Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

PRAJA TELEVISION
The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 168 | హైదరాబాద్ | సోమవారం 11 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# తెలంగాణ భాజపాదే..

## కాంగ్రెస్, భారాస విఫల వాగ్దానాలతో రాష్ట్ర ప్రజల్లో సహనం నశించింది



### ప్రపంచవ్యాప్తంగా ఇంధన విపత్తు నెలకొంది

అందరూ పొదుపుగా వాడుకోవాలి

రసాయన ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు

ఏడాదిపాటు బంగారం కొనొద్దని సూచన

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సభలో ప్రధాని మోదీ

**హైదరాబాద్, మే 10 (ప్రజాతీర్పు):**

తెలంగాణలో కాంగ్రెస్, భారాస విఫల వాగ్దానాలు, కుటుంబ రాజకీయాలతో ప్రజల్లో సహనం నశించిందని, ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని... ఇక వచ్చేది భాజపా ప్రభుత్వమే అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'భాజపాతోనే వికసిత్ తెలంగాణ సాధ్యమవుతుంది. ఈ రాష్ట్రాన్ని కొత్త ఆలోచనలు, విజన్, సంకల్పంతో నడిపిస్తాం. బెంగాల్ విజయం అనంతరం.. రాష్ట్రంలో భాజపా సర్కార్ వస్తుందని తెలంగాణ వ్యాప్తంగా చెబుతున్నారు' అని పేర్కొన్నారు. తెలంగాణలో భాజపా జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. దేశం కోసం చనిపోవడమే దేశభక్తి కాదని.. దేశం కోసం

- మిగతా 2వ పేజీలో



### అన్ని వర్గాలకు

## కాంగ్రెస్ సర్కార్ వెన్నుపోటు

**హైదరాబాద్, మే 10 (ప్రజాతీర్పు):**

అలవికాని హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాలకు వెన్నుపోటు పొడిచిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఆదివారం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగసభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. "తెలంగాణ అవినీతిపరుల చేతికి వెళ్లింది. రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. భారాస, కాంగ్రెస్‌ల వంటి అబద్ధపు గ్యారెంటీలు ఇవ్వం. భాజపా చెబితే తప్పకుండా చేసి తీరుతుంది. ముస్లింల సమావేశంలో 'సర్'ని అడ్డుకోవాలని

- మిగతా 2వ పేజీలో



### రేపట్నుంచి పెరగనున్న

## ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మే 10 (ప్రజాతీర్పు):**

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగనున్నాయి. వాతావరణంలో నెలకొన్న మార్పులతో వారం రోజులుగా సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. మంగళవారం నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగనున్నాయి. ఆదివారం రాష్ట్రంలో చాలాచోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదు కాగా.. మంగళవారం నుంచి క్రమంగా పెరిగి సాధారణం కంటే 2 నుంచి

- మిగతా 2వ పేజీలో



నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ సహకారంతో ముఖ్యమంత్రిగా మీరు గుజరాత్ మోడల్‌ను అభివృద్ధి చేశారు. ఆయన స్ఫూర్తితో మీరు నాకు పూర్తి సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నా. ఆయన నాడు గుజరాత్‌కు ఎలా సహకరించారో, ఇప్పుడు తెలంగాణకు మీరు చేయూతనివ్వండి.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## మా ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

### రాష్ట్రం కోసం 2 గంటలు కేటాయించండి

సమీక్షించి మా ప్రాజెక్టులకు అనుమతులిస్తే దేశ జీడీపీకి తెలంగాణ 10 శాతం తిరిగిస్తుంది

వికసిత్ భారత్‌కు ఊతమవుతుంది.. మెట్రో నగరాల్లో ప్రాజెక్టుల కోసం సింగిల్ విండో విధానం పెట్టండి

ప్రధాని మోదీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని, రెండు గంటలు సమయం కేటాయించి సమీక్షించి వేగంగా అనుమతులిస్తే దేశ జీడీపీకి 10 శాతం తెలంగాణ తిరిగిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. 'తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతిస్తే వికసిత్ భారత్‌కు ఊతమవుతుంది. రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాజెక్టులకు అత్యవసర అనుమతులు కీలకం. ఈ విషయంలో నేను మిమ్మల్ని, కేంద్ర మంత్రులను అనేకసార్లు కలిశా' అని వివరించారు. మెట్రో రైలు, రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్‌సిటీ, మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. హైదరాబాద్‌లోని హెచ్.ఐ.సి.సి.లో ఆదివారం ప్రధాని చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగ్గా... ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'పదేళ్లలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా నిలబెడతాం. నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ సహకారంతో ముఖ్యమంత్రిగా మీరు గుజరాత్ మోడల్‌ను అభివృద్ధి చేశారు. ఆయన స్ఫూర్తితో మీరు నాకు పూర్తి సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నా. ఆయన నాడు గుజరాత్‌కు ఎలా సహకరించారో, ఇప్పుడు తెలంగాణకు మీరు చేయూతనివ్వండి. గుజరాత్‌కు ఇచ్చినట్లుగా తెలంగాణకు నిధులు ఇవ్వండి' అని ప్రధాని మోదీని కోరారు. "ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు. ఎన్నికలయ్యాక అందరి దృష్టి అభివృద్ధిపైనే. ఇది కేంద్ర సర్కార్ కార్యక్రమం కాదు.. వికాస్ ఉత్సవం.. తెలంగాణ వికాస్ ఉత్సవం. తెలంగాణ వికసిస్తే దేశం వికసిస్తుంది' అని సీఎం రేవంత్ అన్నారు. "దేశం విషయంలో మీతో మేం కలిసే ఉన్నాం. మీరు వికసిత్ భారత్-2047 రూపొందించి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుడితే, మేము తెలంగాణ రైజింగ్-2047తో పని చేస్తున్నాం. తెలంగాణ 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీ, 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడానికి కేంద్రం సహకరించాలి. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవగానే తెలంగాణకు వచ్చారు. రాజకీయాలు మాట్లాడం. మనం అభివృద్ధిపై దృష్టి సారించాలి. తెలంగాణను మొదటి స్థానంలో నిలిపేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. దేశ జనాభాలో 3 శాతం కంటే తక్కువగా ఉన్న తెలంగాణ.. జీడీపీలో 5 శాతం సమకూరుస్తోంది. 2047 నాటికి ఇది 10 శాతంగా ఉండాలన్న లక్ష్యానికి కేంద్రం అన్ని విధాలా సహకరించాలి" అని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్

- మిగతా 2వ పేజీలో



### కాషాయ శ్రేణుల్లో

## మోదీ జోష్

### తదుపరి లక్ష్యం తెలంగాణ అంటూ ఉత్సాహం

సభ విజయవంతంపై పార్టీ వర్గాల సంతృప్తి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ పర్యటన భాజపా శ్రేణుల్లో జోష్ నింపింది. తదుపరి లక్ష్యం తెలంగాణనే అంటూ శ్రేణులు కేరింతలు కొడుతుండగా... మోదీ నోటి నుంచి సైతం అవే మాటలు వెలువడటం వారి ఉత్సాహాన్ని రెట్టింపుచేసింది. సుమారు ఏడు గంటలపాటు రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేసిన మోదీ.. వివిధ పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు భాజపా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లి సుమారు గంటసేపు ఉండటంతో పాటు శస్త్రచికిత్స జరిగి విశ్రాంతి



## ప్రజల డబ్బు తాకను

తప్పు చేయను.. చేసిన వారిని వదిలిపెట్టను

పాలనలో సరికొత్త అధ్యాయం మొదలైంది

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

ప్రమాణం చేశాక భావోద్వేగ ప్రసంగం

చెన్నై: 'ప్రభుత్వ పాలనపరంగా కొత్త అధ్యాయం మొదలైంది. దాని వాస్తవ రూపాన్ని చూద్దాం. లౌకికవాద, సామాజిక న్యాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దాం. ప్రజా సంక్షేమమే నా ప్రభుత్వ లక్ష్యం. అండగా ఉండండి. అందరూ నాతో కలిసి రండి' అని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. తనను ఆదరించిన ప్రజలకోసం.. విద్య, రేషన్, వైద్యం, తాగునీరు, రోడ్లు, బస్సు సేవలు వంటి వాటిపై ప్రాధాన్యంగా ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఒక్క పైసా ప్రజాధనాన్ని కూడా తాకనని, అది తనకు అవసరం లేదనే విషయం అందరికీ తెలుసన్నారు. తాను తప్పుచేయనని, తప్పు చేసినవారు ఎంతటివారైనా, తన ప్రభుత్వంలో ఉన్నవారైనా సరే వదలనని స్పష్టంచేశారు. గెలిచాం కదా.. ఆట ఆడిద్దాం

- మిగతా 2వ పేజీలో




ఈ ఏడాది యథావిధిగా

## ఇంటర్ ప్రవేశాలు

పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై సమీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి

భాగస్వాములతో విస్తృత సంప్రదింపులకు ఆదేశం

శాసనసభలో చర్చ తర్వాతే నిర్ణయం

**హైదరాబాద్, మే 10 (ప్రజాతీర్పు):**

ఈ ఏడాది యథావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం.. ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్‌ను రద్దుచేసి సీబీఎస్‌ఈలో ఉన్నట్లుగానే 11, 12 తరగతులు నిర్వహించాలని.. ఫలితంగా డ్రాపౌట్ల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్‌ఈతోపాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించాలి

### ప్రధాని మోదీకి మహేశ్‌కుమార్‌గౌడ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 10 (ప్రజాతీర్పు):**

రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు ప్రధానికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రావాల్సిన అనుమతుల గురించి లేఖలో ప్రస్తావించారు. "మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం తెలపాలి. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు తగిన సహకారం అందించాలి. కీలకమైన రీజనల్ రింగ్‌రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి కేంద్ర మంత్రివర్గ

- మిగతా 2వ పేజీలో

## అన్ని వర్గాలకు కాంగ్రెస్ సర్కార్ వెన్నుపోటు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు సైతం ఆమోదించిన 'సర్'ని సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి వ్యతిరేకించడం సిగ్గుచేటు. మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్లు ఇచ్చింది. రాష్ట్రంలో జాతీయ రహదారులకు రూ.1.85 లక్షల కోట్లు కేటాయించింది. అన్ని జిల్లాలకు జాతీయ రహదారులను అనుసంధానం చేస్తున్నాం. రాష్ట్రానికి ఐదు వందే భారత్, నాలుగు అమృత్ భారత్ రైళ్లను కేటాయించాం. వారం రోజుల్లో మరో ఎనిమిది కొత్త రైళ్లను ప్రారంభించుకోబోతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక కొత్త రైల్వే స్టేషన్ అయినా నిర్మించారా? మోదీ ప్రభుత్వం.. రాష్ట్రంలో 42 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తోంది. దేశవ్యాప్తంగా ఏడు బుల్లెట్ రైళ్లను కేటాయిస్తే.. అందులో మూడు తెలంగాణకు కేటాయించారని గర్వంగా చెబుతున్నా. రూ.1.55 లక్షల కోట్లతో రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డపై బుల్లెట్ రైళ్లు రానున్నాయి. ఇన్నేళ్ల తమ పాలనలో రాహుల్ గాంధీ ఇచ్చారా? కేసీఆర్ తీసుకొచ్చారా? అలంపూర్ జోగులాంబ, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాం" అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## రేపట్నుంచి పెరగనున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

4డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ సూచించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని వివరించింది. ఈ వారాంతం వరకు ఉష్ణోగ్రతలు అధికంగానే నమోదవుతాయని తెలిపింది. ఆదివారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే గరిష్ట ఉష్ణోగ్రత నిజామాబాద్‌లో 41.6 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత ఖమ్మంలో 22.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. సోమవారం ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వివరించింది.

## మా ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

నగరాలకు సంబంధించిన ప్రాజెక్టులకు త్వరితగతిన క్లియరెన్స్ కోసం ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక సింగిల్ విండో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానికి సూచించారు. ఈ ఆరు నగరాలు జాతీయ ప్రాధాన్యం కలిగి ఉన్నాయని, కీలక ప్రాజెక్టులకు వేగంగా అనుమతి ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. "జాతీయ భద్రత, జాతీయ అభివృద్ధే మనకు అత్యంత ప్రాధాన్యమైనవి. ముందు భారతదేశం.. తర్వాత ప్రజలు.. ఆ తర్వాతే పార్టీ అనేది స్పష్టం. ఆ స్ఫూర్తితోనే దేశ నిర్మాణానికి మీరు వికసిత్ భారత్ 2047ను ప్రకటించినప్పుడు, మేము భాగస్వాములమయ్యాం. తెలంగాణ రైజింగ్‌కు మీరు పూర్తి సహకారం అందిస్తారనే విశ్వాసం మాకు ఉంది" అని ప్రధాని మోదీని ఉద్దేశించి రేవంత్ అన్నారు.

## ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ ప్రవేశాలు

(మొదటి పేజీ తరువాయి)

చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలను నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణాలతో చర్చించారు. విలీనంతో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను లోతుగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనంచేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని సీఎం స్పష్టం చేశారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదంతోపాటు ఆర్థిక అనుమతులివ్వాలి. దక్షిణ భాగం నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలి. ఆర్‌ఆర్‌ఆర్ వెంట రైలుమార్గాన్ని వంద శాతం కేంద్ర నిధులతో చేపట్టాలి. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లైన్లతోను.. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేల నిర్మాణం చేపట్టేందుకు చొరవ చూపాలి. ఔటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్) నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు రేడియల్ రోడ్లను జాతీయ అభివృద్ధి కారిడార్లుగా పరిగణించి రూ.45 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలి. హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా మార్చే ప్రాజెక్టుకు ఆర్థికసాయం అందించాలి. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహారాష్ట్రతో మాట్లాడి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి అనుమతి ఇప్పించాలి. విభజన చట్టం హామీలు, పెండింగ్ అంశాలను పరిష్కరించాలి. కాజీపేటలో పూర్తిస్థాయి కోచ్ తయారీ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలి. కొత్త జిల్లాలకు జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలను త్వరగా మంజూరు చేయాలి" అని లేఖలో కోరారు. ఈ అంశాలపైన స్పష్టత ఇస్తేనే తెలంగాణపై మోదీకి, భాజపా నేతలకు ప్రేమ ఉన్నట్లుగా భావిస్తామని పేర్కొన్నారు.

## ప్రజల డబ్బు తాకను

(మొదటి పేజీ తరువాయి)



అనే ఆలోచన ఎవరిలోనైనా ఉంటే ఈ క్షణమే తుడిచేయాలని ఎమ్మెల్యేల్ని ఉద్దేశించి చెప్పారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ప్రమాణం చేశాక ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి విజయ్ ప్రసంగించారు. తాను ఎలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. 'ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదురైనా నా వెంట నిలిచారు. సి.జోసెఫ్ విజయ్ అనే నేను.. అని చెప్పే స్థాయికి తీసుకొచ్చారు' అంటూ ప్రజల అభిమానాన్ని గుర్తుచేసుకున్నారు. 'అసత్య హామీలతో మోసం చేయను. ప్రజలకు తెలియకుండా చాటుమాటు పనులు చేయను' అని విజయ్ చెప్పారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని, ఖజానా పూర్తిగా ఖాళీగా అయిందన్నారు. రాష్ట్ర పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. తన పాలనలో అందరూ బాగుంటారని, మైనారిటీలకు అండగా ఉంటానన్నారు. తాను కొందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపాలంటూ.. 'నా చిన్నారి స్నేహితులారా.. మీవల్లే ఇదంతా జరిగింది. మీ భవిష్యత్తు కోసం చాలా మంచి విషయాల్ని మీ విజయ్ మామ తీసుకొస్తాడు. విశ్వాసంతో ఉండండి' అని హామీ ఇచ్చారు.

# తెలంగాణ భాజపాదే..

(మొదటి పేజీ తరువాయి)

జీవించడం, కర్తవ్యం నిర్వహించడమూ దేశభక్తే అవుతుందని అన్నారు. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని తెలిపారు. "పశ్చిమబెంగాల్‌లో తొలిసారి గొప్ప మెజారిటీతో భాజపా సర్కారు అధికారంలోకి వచ్చింది. దేశంలో కాంగ్రెస్ అవినీతిని పెంచి, కుటుంబ పాలన, రాజ్యాంగ సంస్థల గొంతు కోసే ప్రయత్నం చేసింది. టీఎంసీ కాంగ్రెస్ నుంచి ఈ చెడు లక్షణాలు నేర్చుకుంది. లెఫ్ట్ పార్టీల తప్పుడు పనులు చూసి అలవాటు చేసుకుంది. అక్కడ తానాషాహీ నమూనాలో మొత్తం తోడేళ్లను నింపేసింది. ఆ రాష్ట్ర ప్రజలను బానిస తోడేళ్ల మధ్య బంధించింది. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ రాజకీయాలను, తానాషాహీ నమూనాను ఓడించారు. ప్రజలు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారు. ఈ చరిత్రాత్మక విజయం దేశవ్యాప్త ఉత్సవం అయింది. ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ఏ గెలుపుపైనా ఇలాంటి చర్చ జరగలేదు. ఈ ఉత్సాహం తెలంగాణలోనూ కనిపిస్తోంది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో భాజపాకు ప్రజాదరణ రోజురోజుకీ పెరుగుతోంది. అభివృద్ధి, సుపరిపాలన చూసి ఓటు వేస్తున్నారు.





### అప్పట్లో భాజపాకు తెలంగాణ అండగా నిలిచింది

దేశంలో అస్సాం నుంచి ఒడిశా వరకు.. బెంగాల్ నుంచి పుదుచ్చేరి వరకు ఎన్నికల్లో భాజపా విజయం.. భారత రాజకీయాల్లో పెద్దమార్పు. ప్రజలు వంశవాదం, కుటుంబవాదాన్ని కాదని.. విశ్వాసవాదాన్ని ఎన్నుకుంటున్నారు. భాజపా జెండా ఎత్తేందుకు సిద్ధంగా లేనిచోట.. ఇప్పుడు భాజపా ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నాయి. పదేళ్ల క్రితం అస్సాంలో భాజపాకు కొందరే సభ్యులు ఉండేవారు. ఇప్పుడు వరుసగా మూడోసారి భాజపా, ఎన్డీయే సర్కారు వచ్చింది. పదేళ్ల క్రితం బెంగాల్‌లో ముగ్గురే ఎమ్మెల్యేలుండగా ఇప్పుడు ఆ సంఖ్య 200 దాటింది. భాజపాకు గతంలో తెలంగాణ గడ్డ అండగా నిలిచింది. అప్పట్లో లోక్‌సభలో పార్టీ ఎంపీలు ఇద్దరు ఉంటే.. అందులో ఒకరు తెలంగాణ నుంచి ఉన్నారు. ఇప్పుడు ఎనిమిది మంది ఉన్నారు. తెలంగాణలో భారీ మెజార్టీతో భాజపా సర్కారు ఏర్పాటవుతుందన్న నమ్మకం పార్టీ కార్యకర్తల్లో, ప్రజల్లో వచ్చింది.

### చివరి శ్వాస తీసుకుంటున్న మావోవాదం

దేశంలో మావోయిస్టుల కారణంగా చాలా నష్టం జరిగింది. కాంగ్రెస్, లెఫ్ట్‌పార్టీలు వారికి తెరవెనుక సహాయం చేయడంతో ఏళ్ల పాటు వారి ఆగడాలు సాగాయి. ఇప్పుడు భాజపా హయాంలో మావోవాదం చివరి శ్వాస తీసుకుంటోంది. తెలంగాణ ఈ సమస్య నుంచి విముక్తి పొందుతోంది. గత 11, 12 ఏళ్లుగా కాంగ్రెస్ కూటమి మావోయిస్టులపై చర్యలు తీసుకోకుండా కాపాడే ప్రయత్నం చేసింది. తెలంగాణలో పోలీసులకు స్వేచ్ఛ ఇస్తే.. శక్తిని చూపేందుకు అవకాశమిస్తే ఎప్పుడో మావోయిస్టుల ఆటలకు అడ్డుకట్టపడేది.

### ఇంధన భారాన్ని సర్కారు భుజాలపై వేసుకుంది

ప్రపంచ వ్యాప్తంగా ఇంధన విపత్తు నెలకొంది. ఇరాన్-అమెరికా యుద్ధంతో నెలకొన్న ఇంధన విపత్తు నుంచి బయటపడేందుకు భారత ప్రభుత్వం రెండు నెలలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రభావం భారత్‌పై ఎక్కువే ఉంది. మన వద్ద చమురు నిల్వ చేసేందుకు పెద్దపెద్ద బావులు లేవు. ఎప్పటికప్పుడు అవసరాల మేరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలు పెరిగి.. ఆకాశాన్ని దాటాయి. ప్రజలపై ఇంధన భారం వేయకుండా ఆ భారాన్ని సర్కారు భుజాలపై వేసుకుంది. ఈ విపత్తు నుంచి బయటపడేందుకు ఎన్ని ఉపాయాలు చేస్తున్నా సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ సమస్య కేంద్ర ప్రభుత్వానిదో.. భాజపాదో లేదా ఇతర రాజకీయ పార్టీలదో, వ్యక్తిదో కాదు.. ఇది దేశ సమస్య. ప్రజలు, రాజకీయపార్టీలు, ప్రభుత్వాలు, సమాజాలన్నీ ఈ విపత్తుపై సంకల్పం తీసుకోవాలి. ఈ సమస్య నుంచి బయటపడేలా సమన్వయంతో ముందుకెళ్లాలి.

### వర్క్ ఫ్రం హోమ్.. ఆన్‌లైన్ సమావేశాలు..

పెట్రోల్, డీజిల్ దిగుమతి చేయాలంటే భారీగా విదేశీమారకద్రవ్యం ఖర్చుపెట్టాలి. ఈ ఖర్చును తగ్గించాలంటే మనం తీసుకునే చిన్నచిన్న చర్యలతో దేశానికి మేలు చేయవచ్చు. దేశ ప్రజలంతా ఇంధన పొదుపు చేయాలి. మెట్రో రైలు సౌకర్యం ఉంటే.. అందులోనే వెళ్లాలి. కారులో వెళ్లాలంటే కార్‌పూల్ చేసుకుని, ఇతరులను కూర్చోబెట్టుకోవాలి. ఎలక్ట్రిక్ వాహనాలున్న వారు.. వాటిని ఉపయోగించాలి. కరోనా సమయంలో వర్క్ ఫ్రం హోమ్, ఆన్‌లైన్ సమావేశాలు, వీడియో కాన్ఫరెన్సులు అలవాటయ్యాయి. ఇప్పుడు మరోసారి ఉపయోగించాల్సిన అవసరముంది. విదేశాల్లో వివాహాలు, విదేశీ పర్యటనలు మధ్యతరగతి కుటుంబాల్లో పెరిగాయి. ఈ విపత్తు కాలంలో దేశభక్తి నిరూపించుకునేందుకు ఆయా వేడుకలను విదేశాల్లో కాకుండా.. భారత్‌లో నిర్వహించాలి.

### ఐదారేళ్లుగా సప్లై చైన్‌కు ఆటంకం...

కరోనా, ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-అమెరికా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా సప్లై చైన్ సమస్యలు పెరిగాయి. ఐదారేళ్లుగా వరుసగా వస్తున్న ఈ విపత్తుల నుంచి బయటపడేందుకు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. సప్లైచైన్ సమస్యలు ఎన్ని ఉన్నా ప్రపంచ వ్యాప్తంగా ఫర్టిలైజర్ బస్తా రూ.3 వేలు ఉంటే.. దేశంలోని రైతులకు రూ.300కే ఇస్తున్నాం. కాంగ్రెస్ లక్ష్యం దేశప్రజలకు సేవ చేయడం కాదు... ప్రజలను విభజించి, వారి మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమే. అది లెఫ్ట్‌పార్టీల కన్నా అతిపెద్ద మావోవాది. ముస్లిం లీగ్ కన్నా ఎక్కువ కట్టర్ ముస్లిం లీగ్ అయింది. కాంగ్రెస్‌ను ఇప్పుడంతా ఎంఎంసీ అంటున్నారు.. అంటే ముస్లింలీగ్, మావోవాదీ కాంగ్రెస్. దేశంలో 3 రాష్ట్రాల్లోనే కాంగ్రెస్ సీఎంలు ఉన్నారు. ఎక్కడైనా వారిది ఒకటే విధానం. ఎన్నికలకు ముందు ఆకాశం నుంచి చుక్కల్ని తెంపి తీసుకువస్తామంటూ అబద్ధాల హామీలు ఇస్తారు. ఎన్నికలు ముగిశాక మరిచిపోతారు. హిమాచల్, కర్ణాటకలలో ఇచ్చిన హామీలు మరవడంతో అక్కడి ప్రజలు పరేషాన్‌లో ఉన్నారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి ఉంది.

### సబ్ అచ్ఛా హువా సభపై ప్రధాని మోదీ సంతృప్తి

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం పరేడ్ గ్రౌండ్‌లో సభ బాగా జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. సభలో మోదీ ప్రసంగం తర్వాత వేదిక దిగేముందు భాజపా నేతలు ప్రధానికి వీడ్కోలు పలికే క్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో మాట్లాడిన మోదీ 'సబ్ అచ్ఛా హువా' అన్నారు. అనంతరం పీఎంవో అధికారులు సైతం ఫోన్ చేసి సభ నిర్వహణపై ప్రధాని సంతోషంగా ఉన్నారని తెలిపారని భాజపా వర్గాలు వెల్లడించాయి.

### దానం అక్కర్లేదు.. బంగారం కొనకుంటే చాలు..

బంగారం కొనుగోలులో విదేశీమారక ద్రవ్యం ఎక్కువ ఖర్చు అవుతుంది. గతంలో విపత్తులు, యుద్ధాలు వస్తే ప్రజలు దేశహితం కోసం బంగారం ఇచ్చేవారు. ఇప్పుడు ప్రజలు దానం చేయనక్కర్లేదు. దేశం కోసం వివాహాలు, ఇతర ఫంక్షన్ల కోసం కుటుంబాలు ఏడాది వరకు బంగారాన్ని కొనకూడదు. విదేశీవస్తువుల కొనుగోలును తగ్గించాలి. విదేశీమారక ద్రవ్యాన్ని కాపాడుకునేందుకు ఇది మంచి మార్గం అవుతుంది. గతంలో భారత్‌లో రాగి అందుబాటులో ఉండేది. ఇప్పుడు కాపర్‌ప్లాంట్లను మూసివేయడంతో.. దిగుమతి చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. వంటనూనెకు విదేశీ మారకద్రవ్యం ఖర్చవుతోంది. కుటుంబంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించినా దేశసేవలో పాలుపంచుకున్నట్లే. దేశ ఖజానాతో పాటు కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుంది. పంటలకు రసాయనిక ఎరువులు దిగుమతి చేసుకుంటున్నాం. అతిగా వినియోగించడంతో పంట నాశనంతో పాటు భూమిని కాపాడుకోలేకపోతున్నాం. వీటి వినియోగాన్ని 25-50 శాతానికి తగ్గించడంతో పాటు సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు భూమిని ఆరోగ్యంగా పెట్టవచ్చు. డీజిల్ పంపులకు బదులుగా సోలార్ పంపులు వినియోగించాలి. దేశప్రజలు స్థానికంగా దొరికే, ఉత్పత్తయ్యే వస్తువులు కొనాలి. మేడిన్ ఇండియా వస్తువులతో విదేశీ నిల్వలు కాపాడుకోవచ్చు. ఇంట్లో రోజువారీ ఎన్ని వస్తువులు వినియోగిస్తున్నాం.. వాటిలో విదేశీవస్తువులు ఏమిటి లెక్కించి.. వాటిని స్వదేశీలోకి మార్చాలి" అని ప్రధాని మోదీ ఉద్బోధించారు.

## కాషాయ శ్రేణుల్లో మోదీ జోష్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొంటున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను పరామర్శించారు. హెటిరో సంస్థ నిర్మించిన సింధు ఆసుపత్రిని ప్రారంభించారు. అటు అభివృద్ధి పనులు, ఇటు రాజకీయ సభలతో ప్రధానమంత్రి పర్యటన వ్యూహాత్మకంగా జరిగింది. మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక... తొలిసారి మోదీ రాష్ట్రానికి వస్తున్నారంటూ భాజపా నాయకత్వం కొద్ది రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో పాటు, దానికి తగ్గట్టుగా బహిరంగ సభకు జనాన్ని సమీకరించింది. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో భారీ విజయంతో ఇక అధిష్ఠానం దృష్టి తెలంగాణపైనే అని రాష్ట్ర భాజపా నాయకులు ధీమాతో ఉన్నారు. తెలంగాణలో తదుపరి ప్రభుత్వం భాజపాదేనంటూ బహిరంగ సభలో మోదీ ధీమాగా పేర్కొనడం వారిలో విశ్వాసాన్ని మరింత పెంచింది. 'అబ్‌కీ బార్ తెలంగాణ..' అంటూ నినాదాలు చేయించడం ద్వారా కార్యకర్తల్లో నమ్మకం కల్పించడానికి మోదీ ప్రయత్నించారు. ముస్లిం, మార్క్సవాదీ కాంగ్రెస్ అంటూ కొన్ని ఘాటైన విమర్శలు చేశారు. ఓట్లు వేయించుకున్నాక ప్రజలను మర్చిపోతోందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పై మోదీ విమర్శలు గుప్పించారు. కుటుంబ పార్టీ అంటూ భారాస గురించి పరోక్షంగా మాట్లాడారు. అయితే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేదా విపక్ష నేత కేసీఆర్ పేర్లను ప్రస్తావించకుండానే ప్రధాని ప్రసంగం కొనసాగింది.


### రాష్ట్రానికి ప్రాధాన్యం

రాష్ట్రంలో రూ.9,377 కోట్ల అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు చేయడం... తెలంగాణకు భాజపా సర్కారు ప్రాధాన్యం ఇస్తోందనే విషయాన్ని స్పష్టం చేస్తోందని శ్రేణులు పేర్కొంటున్నాయి. రాష్ట్రానికి కేంద్రం ఏం తక్కువ చేయలేదని... అధికార, ప్రతిపక్ష పార్టీలకు కౌంటర్లు ఇస్తూ రాష్ట్ర నాయకులు కూడా కార్యకర్తల్లో విశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేశారు. 8 మంది భాజపా ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏం తీసుకొచ్చారని తరచూ విమర్శించే వారికి ప్రధాని ఇప్పుడు ప్రారంభించిన అభివృద్ధి పనులే నిదర్శనమంటూ భాజపా ముఖ్య నేతలు పదేపదే ప్రజలకు వివరించారు.

### పరేడ్ చేసిన కమళ దళం

తాజా ఎన్నికల్లో రెండు రాష్ట్రాల్లో సత్తా చాటిన అనంతరం రాష్ట్ర పర్యటనకు వచ్చిన మోదీకి భాజపా శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. హైదరాబాద్‌లో భారీ ఎత్తున హోర్డింగ్‌లు, కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ జనసమీకరణ చేసి పరేడ్ మైదానానికి తరలించారు. సమీకరణలో యువత, మహిళలపై పార్టీ శ్రేణులు ఎక్కువగా దృష్టిసారించాయి. సికింద్రాబాద్ ప్రాంతంలో ఎటు చూసినా కాషాయ వర్ణమే కనిపించింది. ప్రధాని పరేడ్ మైదానంలోకి వస్తుండగానే వేల మంది కార్యకర్తలు, కళాకారులు డప్పు చప్పుళ్లు, తెలంగాణ సంస్కృతితో ఘన స్వాగతం పలికి తమ అభిమానం చాటుకున్నారు. మొత్తంగా ఆశించిన స్థాయిలో సభ విజయవంతమైందని భాజపా వర్గాలు సంతృప్తి వ్యక్తంచేశాయి.








## చిరు జాగ్రత్తలే.. చిరాయువు

### సత్ఫలితాలిస్తున్న 'ఎరైవ్-ఎలైవ్' కార్యక్రమం

### నాలుగు నెలల్లో 400 తగ్గిన రోడ్డు ప్రమాద మరణాలు

### పోలీసుల పరిశీలనలో వెల్లడి

చిన్నచిన్న లోపాలే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు తీస్తున్నాయి. సరైన పర్యవేక్షణ ద్వారా వాహనదారులు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకునేలా చేయగలిగితే సగటున ఏడాదికి కనీసం 1200 మంది ప్రాణాలు కాపాడవచ్చని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన 'ఎరైవ్-ఎలైవ్' కార్యక్రమం వల్ల ఒనగూరిన ప్రయోజనాలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టమైంది. గత ఏడాది మొదటి నాలుగు నెలలతో పోల్చుకుంటే ఈ ఏడాది ఇదే సమయానికి ఏకంగా 400పైగా మరణాలు తగ్గాయి. గడిచిన ఆరేళ్లలో ఇదే అత్యధిక తగ్గుదల. ఈ నేపథ్యంలో 'ఎరైవ్-ఎలైవ్' కార్యక్రమం సందర్భంగా అమలు చేసిన విధానాలను కొనసాగించాలని అధికారులు భావిస్తున్నారు.

### ఏంటి ఈ ఎరైవ్-ఎలైవ్?

ఏటికేడు పెరిగిపోతున్న ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్ర పోలీసుశాఖ కొన్ని నెలల క్రితం 'ఎరైవ్-ఎలైవ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ప్రమాదాలకు దారితీసే కారణాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, నిబంధనలు పాటించేలా చూడటం దీని ప్రధాన లక్ష్యం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. ముఖ్యంగా హెల్మెట్ లేకపోవడం, సీటుబెల్టు పెట్టుకోకపోవడం, మితిమీరిన వేగం, ఎడమవైపు నుంచి వాహనాలను ఓవర్‌టేక్ చేయడం, మలుపుల వద్ద వాహనాల వేగం తగ్గించకపోవడం, మద్యం తాగి నడపడం వంటి వాటివల్ల ప్రమాదాలు జరిగే తీరును ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ క్రమంలో జనవరి 1 నుంచి ఏప్రిల్ నెల వరకూ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలను అంతకుముందు ఆరేళ్లతో ఇదే సమయంతో పోల్చి విశ్లేషించగా ప్రమాదాలు పెరుగుతూనే ఉన్నప్పటికీ మరణాలు మాత్రం తగ్గినట్లు వెల్లడయింది. ముఖ్యంగా గతఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో మరణాలు ఏకంగా 15% అంటే 427 తగ్గాయి. ఇదే ఒరవడి కొనసాగితే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల మరణాలు 1200 వరకూ తగ్గించే అవకాశం ఉంది. అనుభవపూర్వకంగా ఇది రుజువైంది కాబట్టి ప్రజలు కూడా రోడ్డు నిబంధనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోటరీ క్లబ్, ఆపి సేవలు అభినందనీయం




## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 10.**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డి ఎస్పీ పురుషోత్తం రెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఆపి ప్రైవేంటివ్ హెల్త్ క్లినిక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం. దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేసే కార్యక్రమం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పావని కంటి హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జగిత్యాల పూర్వ అధ్యక్షుడు, శాసన సభ్యుడు డా. సంజయ్ కుమార్, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి పాల్గొని, దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమం నిర్వహించగా, టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు, సభ్యులు కొత్త ప్రతాప్, టీవీ సూర్యం, డా. వెంకటేశ్వర్, డా.విజయ్, డా.శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు సుంకేటి మమత, దుమాల రాజ్ కుమార్, కోరే గంగమల్లు, నాయకులు బాల ముకుందం, ఖజిం అలీ, బాసమహేష్, వేణు, అబ్బూరి మల్లేశం గౌడ్, పులి నర్సయ్యా, వంశీ,మహేష్,రవి గౌడ్, రామకృష్ణారెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా రోటరీ క్లబ్ ఆపి, రెడ్ క్రాస్ సోసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుకు వస్తూ వారి వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న సందర్భంలో ఆయా సంస్థలకు అభినందనలు చెబుతున్నామన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల ప్రాంతంలో సేవయే పరమావధిగా తామందరము కలిసి చేస్తున్న కృషి ఫలితంగానే ఈరోజు ప్రజలందరి ఆదరణతో శాసనసభ్యుడి స్థాయికి తాను ఎదగగలిగానని అన్నారు. ప్రధానంగా ఉచిత కంటి ఆపరేషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అర్హులైన వారికి దివ్యంగా ఉపకరణాలు విద్యార్థులకు కంటి పరీక్షలు రోటరీ గంగా పేరుతో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు ఉచిత వైద్య శిబిరాలు లాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను ఎలాంటి లాభపరీక్ష లేకుండా ఒక టీం వర్క్ గా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వాలు పేద ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా, స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు అండగా నిలిచే పారిశ్రామిక వర్గాల వారు, వివిధ వ్యాపార సంస్థల వారు సిఎస్ఆర్ నిధులతో చేపట్టే నిధులు అర్హులైన వారికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రోటరీ ఆపి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇలాంటి సంస్థలు నిర్వహించే కార్యక్రమాలు పేద ప్రజలకు సమాజంలో ఎంతగానో ఉపయోగపడటం అభినందనీయమని వారు చేస్తున్న కృషి హర్షనీయమని అన్నారు.



# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## వేములవాడ డి ఎస్పి శ్రీనివాసులు.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) మే 09**

రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా వేములవాడ డీఎస్ పి శ్రీనివాస్లు ఆధ్వర్యంలో మత పెద్దలు, ముస్లిం లతో పీస్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పండుగను శాంతియుతంగా సోదర భావంతో నిర్వహించుకోవాలని, గోవధ పై నిషేధం ఉన్నందున స్లాటర్ హౌస్ ల లో గో వధ చేయరాదని అన్నారు. ఈసందర్భంగా వేములవాడ పట్టణ ఎస్ హెచ్ వో వీర ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలగడం మంచి సంప్రదాయమని అన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని, అలాంటి సందేశాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , పట్టణ ముస్లిం కమేటి అధ్యక్షులు అక్రమ్, కాన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షులు పాష సయ్యద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళాలు

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా)మే 10**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి మరియు విస్తరణ కోసం భక్తులు ఉదారంగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కవాడిగూడకు చెందిన శ్రీ గోరింకల సుగుణ గారు రూ.1,00,011 విరాళంగా అందజేశారు. అలాగే కరీంనగర్ ముకరంపుర కు చెందిన శ్రీ శ్రీరాముల సత్తమ్మ గారు రూ.1,01,116 విరాళంగా సమర్పించారు భక్తులు అందజేసిన విరాళాలను దేవస్థానం ఈవో శ్రీమతి రమాదేవి గారు ఆలయంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ అధికారులు తెలిపారు.



# కన్నుల పండుగగా శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

## ముఖ్య అతిధిగ పాల్గొన్న ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 10**

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని పెండ్ పెల్లి గ్రామంలో,హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.మాజీ శాసనసభ్యులు గారితో పాటు సర్పంచ్ శ్రీనివాస్, వి డి సి అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో సాగర్ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,పోశెట్టి,బీజెపి నాయకులు బోస్లే బాజీరావు పటేల్ ,హనుమాన్ దీక్ష స్వాములు,మహిళ సోదరి మణులు, తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను పరామర్శించిన కోరుకంటి చందర్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 10:**

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరామర్శించారు. శనివారం పెద్దపల్లి జిల్లా ఆస్పత్రికి వెళ్లిన ఆయన, వివేక్ పటేల్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని, మెరుగైన చికిత్స కొనసాగించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా వివేక్ పటేల్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ప్రవీణ్, మారుతి, తుమ్మ శ్రీనివాస్ పటేల్, సాయి పటేల్ తదితరులు ఉన్నారు.

# ఉదయపు నడక సంపూర్ణ ఆరోగ్యనికి మేలు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 10**



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రానికి చెందిన యువకులు ప్రతిరోజూ ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను, చాటుతున్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కుర్ర నవీన్, రాజారాం గజ్జారాం, గుద్దేటి గంగయ్య, బోనగిరి, రమేష్,కొండన్నగారి, కృష్ణారావు,గుద్దేటి చిన్నా గంగయ్య, పొట్ట శ్రీధర్, తేలు మహేష్,గడ్డం గజేందర్ వంటి యువకులు ప్రతిరోజూ తెల్లవారుజామున నడకను తమ దినచర్యలో భాగంగా చేసుకున్నారు. మొబైల్ ఫోన్ల వాడకం,నిశ్చల జీవనశైలి వంటి వాటికి అలవాటు పడుతున్న ప్రస్తుత తరుణంలో, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మార్నింగ్ వాక్ అత్యంత ఆవశ్యకమని వీరు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం నడవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని,శరీర దారుఢ్యం పెరిగి,మానసిక ప్రశాంతత లభిస్తుందని, యువకులు తెలిపారు. మార్నింగ్ వాక్ ద్వారా రక్త ప్రసరణ సక్రమంగా జరిగి, శరీరానికి ఉత్సాహం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని వివరించారు. అంతేకాకుండా, నిత్యం నడవడం ద్వారా షుగర్, బీపీ, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని వారు తెలిపారు. కనీసం రోజుకు అరగంట పాటు నడక అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని యువతకు పిలుపునిచ్చారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి రోజు ఉదయం నడవండి. ఆరోగ్యంగా జీవించండి. అనే నినాదంతో కుంటాల మండల కేంద్రంలోని యువకులు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. వారి ఆరోగ్యంపై చూపుతున్న చొరవ పలువురి ప్రశంసలు అందుకుంటోంది.



# పరేడ్ గ్రౌండ్స్ కు బయలుదేరిన బిజెపి పట్టణ శాఖ

**(నారకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) మే 10**

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ నరేంద్రుడు మన ప్రధాని నరేంద్ర మోడీ గారు తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వేలకోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు బయలుదేరడం జరిగింది అన్నారు మరి రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా ఈరోజు ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమన్లు వాస మల్లేశం బిల్ల కృష్ణారి రేగుల శ్రీకాంత్ మామిండ లక్ష్మీరాజ్యం మహంకాళి శ్రీనివాస్ మనోజ్ యశ్వంత్ మెరుగు లక్ష్మణ్ బాల శేఖర్ మల్లెపు లక్ష్మణ్ పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.



# వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావుకు సన్మానం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 10.**

ఇటీవల నూతనంగా ఎంపికైన తొలి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువాడి నర్సింగరావు కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన జగిత్యాల పి ఆర్ టి యు టిఎస్ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి ధన్నపున్నేని వేణు గోపాల్ రావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వూటూరి మహేశ తదితరులు పాల్గొన్నారు.



# విజయ్ క్యాబినెట్‌లో 29 ఏండ్ల యువ మంత్రి

విజయ్ క్యాబినెట్‌లో 29 ఏండ్ల కీర్తన చోటు దక్కించుకొని పిన్న వయస్కురాలైన మంత్రిగా నిలిచారు. ఆమె శివకాశి నుంచి ఎన్నికైన తొలి మహిళా ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. కీర్తన ఐదు భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు. బాణసంచా పరిశ్రమకు కేరాఫ్ అయిన శివకాశిలో కార్మికుల భద్రత, వారికి మెరుగైన ఆరోగ్య సౌకర్యాల కల్పనపై ఆమె పోరాటం చేశారు. పొలిటికల్ స్ట్రాటజిస్ట్‌గానూ పనిచేశారు.

# బహిరంగ ప్రకటన

కరీంనగర్ లోని గోదాం గడ్డ ప్రాంతానికి చెందిన వాడిని.గోదాం గడ్డ నుండి సప్తగిరి కాలనీ మీదుగా రాంనగర్ వరకు వెళ్లే 60 ఫీట్ల ప్రధాన రహదారి దాదాపు 100 సంవత్సరాలుగా ప్రజల ఉపయోగిస్తున్న ముఖ్యమైన మార్గం. అయితే గోదాం సమీపంలో నిర్మించిన 60 ఫీట్ల సిమెంట్ రోడ్డును కొందరు భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించి,థోబి ఘాట్ మరియు మడేలేశ్వర స్వామి గుడి ఎదురుగా బేస్మెంట్ నిర్మాణం చేపట్టారు.దీంతో రహదారి వెడల్పు 60 ఫీట్ల నుండి కేవలం 20 ఫీట్లకు తగ్గిపోయింది.ఈ అక్రమ నిర్మాణం జరిగి దాదాపు మూడు సంవత్సరాలు అవుతోంది. ఈ సమస్యపై నేను 24 - 05 - 2024 న కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించాను.అనేక సార్లు వారి కార్యాలయానికి వెళ్లి కలిసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే 15 - 09 - 2025 న గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి 'ప్రజావాణి' కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించాను.

**దరఖాస్తు నమోదు సంఖ్య : KAO50/E/2025/1012.**

ఆ దరఖాస్తును అదే రోజు నగరపాలక సంస్థ కమిషనర్ గారికి పంపించి పరిశీలించాలని ఆదేశించినప్పటికీ,ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం గోదాం గడ్డ 43 వ వార్డు ప్రజలు ఈ అక్రమ నిర్మాణం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రధాన రహదారి ఆక్రమణకు గురవడంతో రాకపోకలు కష్టంగా మారాయి. అందు వల్ల గోదాం గడ్డలోని 60 ఫీట్ల రహదారిపై నిర్మించిన అక్రమ బేస్మెంట్ ను వెంటనే తొలగించి,భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని 43 వ వార్డు ప్రజలకు న్యాయం చేయవలసిందిగా మనవి. అదే విధంగా 08 - 04 - 2026 న గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారికి రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తు పంపించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన అందలేదు. కాబట్టి సంబంధిత అధికారులు దయచేసి నా వినతిని పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఈ పత్రిక ద్వారా వినమ్రంగా కోరుతున్నాను.

**ధన్యవాదాలతో**

**భవదీయుడు**
**సందినేని నరేందర్**
**ఇం నెం 7 - 4 - 188, కాశ్మీర్ గడ్డ,కరీంనగర్,**
**సెల్ నెం.8106676007. తేది 07- 05 - 2026.**

# ఈ నెల 11 నుండి విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 10**






ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి చేపట్టనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో విద్యా వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, రైతు నమోదు, జనగణన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. సంక్షేమ, వారం, రైతు వారోత్సవాల అనంతరం విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కార్యాచరణ ప్రకారం ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థలలో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్యా శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, జనగణన ప్రక్రియకు సంబంధించి స్వీయ గణన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని, వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలింపు చేపట్టాలని తెలిపారు. అవసరం ఉన్న గోనె సంచులు, లారీలు, తగినంత మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులలో ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ధాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములను గుర్తించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యక్రమ నిర్వహణపై పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 11వ తేదీ నుండి విద్యా వారోత్సవాల నిర్వహణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు నమోదులో భాగంగా జిల్లాలోని రైతుల వివరాలు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జన గణనలో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ గణన కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించి వివరాలు నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని, 11వ తేదీ నుండి చేపట్టనున్న ఇండ్ల గణన నిర్వహణపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాల నిర్వహణప తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి.రాములు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ భర్త పెత్తనం..

## బోరు బావి వివాదం ఎమ్మెల్యే దృష్టికి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 10**

గ్రామాల్లో మహిళా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం 'సర్పంచ్ పతి' వ్యవస్థ కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం గ్రామంలో సర్పంచ్ ధారవేణి జ్యోతి భర్త పరమేశ్వర్ గ్రామ పరిపాలనలో జోక్యం చేసుకుంటూ పెత్తనం చెలాయిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని తాగునీటి బోరు బావిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొంటూ స్థానికులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు.కాలనీవాసుల కథనం ప్రకారం, ఎన్నో ఏళ్లుగా ప్రజలకు తాగునీటి అవసరాలు తీరుస్తున్న బోరు బావిని తొలగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాజకీయ, వ్యక్తిగత ఆధిపత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ భర్త పరమేశ్వర్ అధికార వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా వరప్రసాద్, చంద్రమౌళి, రాజేష్, సుస్మిత, రాజమ్మ తదితరులు ఎమ్మెల్యేను కలిసి బోరు బావిని యథావిధిగా కొనసాగించాలని కోరారు. గ్రామంలో పారదర్శక పాలన ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ప్రజలకు ఉపయోగపడుతున్న బోరును తొలగించేందుకు ప్రయత్నించడం సరికాదు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో సమస్యను వెంటనే పరిష్కరించాలి" అని కాలనీవాసులు పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న ఈ వివాదం స్థానికంగా చర్చనీయాంశమవగా, మహిళా సర్పంచ్ స్థానంలో భర్తల జోక్యం పెరగడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# వరి కొనుగోలు కేంద్రాలలో వడదెబ్బపై అవగాహన కలిగించిన జిల్లా మాస్ మీడియా అధికారి

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 9**

మంచిర్యాల జిల్లా హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పర్దనపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ దొండ ఏసయ్య,తో కలిసి వడదెబ్బ మరియు ఓఆర్ఎస్ పైన మహిళా గ్రూపులకు అవగాహన కలిగించడము జరిగినది అదేవిధంగా గ్రామపంచాయతీలో ఓఆర్ఎస్ అదేవిధంగా జిల్లాలోని వరి కొనుగోలు కేంద్రంలో పర్దనపల్లి మరియు కర్ణమామిడి గ్రామాలలోని ఐకెపి సోసైటీ కేంద్రంలోనూ సందర్శించి పనిచేస్తున్న కార్మికులకు రైతులకు అవగాహన కలిగించడము మరియు వారిఅందుబాటు లో ఉంచడం జరిగినది ఈ కార్యక్రమంలో హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘుపతి,ఐకెపి,సిబ్బంది శ్రీనివాస్,సిసి రాజమణి, మరియు సిబ్బంది రైతులు పాల్గొన్నారు వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత వేడి గాలుల కారణంగా వడదెబ్బ డిహైడ్రేషన్ సాధారణంగా వచ్చే వ్యాధులు మనము సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చు కావున ప్రజలు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరి కొనుగోలు కేంద్రములలో ఓఆర్ఎస్ ను అందుబాటులో ఉంచడం మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో పనిచేయవద్దని అదేవిధంగా ఓ ఆర్ ఎస్ ను అందుబాటులో ఉంచుకొనడం చేయాలని ఆ కోరినారు ఈ వేసవికాలంలో నీళ్లు కొబ్బరి నీళ్లు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి మనము రోజుకు 15 గ్లాసులు నీటిని తీసుకోవాలి పరిశుభ్రత పాటించాలి భోజనం మితంగా చేయాలి. లేత వర్ణం తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి ఆరుబయట దోమలు కుట్టకుండా చూసుకోవాలి. 200 ఇంటి వద్దనే ఉండాలి బయటకు వెళ్లవలసి వస్తే గొడుగు టోపీ వంటివి తీసుకొని వెళ్ళాలి ముఖ్యంగా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలలో గర్భవతులు చిన్నపిల్లలు బాలింతలు వృద్దులు డయాబెటిస్ అసంక్రమణ వ్యాధులతో ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ముఖ్యంగా పాఠశాలలకు సెలవులు ఉన్నందున పిల్లలు ఎండలు తిరగరాదని తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు అన్ని ఉప కేంద్రములలో ఆశ ఆరోగ్య కార్యకర్తల దగ్గర టిఆర్ఎస్ అందుబాటులో ఉన్నవి జాగ్రత్తలతో మనము మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి వడదెబ్బ తగిలిన వ్యక్తికి త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి చల్లని నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తుడువాలే ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోస్ ద్రావణం త్రాగించాలి ఓఆర్ఎస్ అందుబాటులో ఉన్నచో మొట్టమొదట ఓఆర్ఎస్ గ్రామాన్ని రాగించాలి ఈ లక్షణాలు పాటిస్తూ ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు




# దళిత మహిళ పై అసభ్యంగా పాట రాసి పాడిన వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## దళిత సంఘాల ఐక్య వేదిక

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 9**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రాంతంలో దళిత సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు హాజరు అయి మాట్లాడుతు పెద్దపల్లి జిల్లా రామగుండం ఆర్,జి, గోదావరిఖని లో ఒక దళిత మహిళ పై అసభ్యంగా పాట రాసి పాడి దళిత మహిళ వ్యక్తుత్తం హననం చేయడాన్ని మరియు తన ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి యావత్ మహిళ సోదరీమణులందరని అవమాన పరిచే విధంగా పాట రాసి పాడిన వారిని వారి వెనకాల ఉండి పాట రాయమని,పాడమని ప్రేరేపించిన వారి మీద ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము,ఒక స్త్రీ అందులో దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక స్త్రీ నీ ఇంతలా అవమాన పరిచే విధంగా పాటలు పాడుతూ సభ్య సమాజం తలదించుకునేల చేయడమే అని అన్నారు ముఖ్యంగా సింగరేణిలో ఏఐటీయూసీ యూనియన్ అంటే కార్మిక వర్గానికి ఎర్ర జెండా పార్టీగా కార్మిక వర్గానికి పురుష మహిళ కార్మికులకు అండగా నిలిచి వారి హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం పని చేస్తుందని నమ్మే వారు కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లలో మహిళ కార్మిక కంఠకులుగా మారి మహిళ కార్మికులను ఇలా వేధించాడని తీవ్రంగా ఖండిస్తున్నాము ఏఐటీయూసీ యూనియన్ లో, స్త్రీ లపై పురుషాధిక్యతకు ఈ సంఘటన నిదర్శనం అని ఈ సంఘటనకు బాధ్యులు ఆయన వారిని, వారికి సహకరించిన వారిని ఏఐటీయూసీ అగ్ర నాయకత్వం వెంటనే యూనియన్ నుండి బహిష్కరించాలని, లేనిచో ఈ సంఘటనకు బాధ్యులకు ఏఐటీయూసీ యూనియన్ కొమ్ము కాస్తుందని భావించవలసి వస్తుందని అన్నారు,వెంటనే వారిని ఏఐటీయూసీ యూనియన్ నుండి భిష్కరించాలి అని డిమాండ్ చేస్తున్నాము సింగరేణి యాజమాన్యం కూడా ఈ సంఘటనను తీవ్ర చర్యగా భావించి తక్షణమే వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము పోలీస్ అధికారులు కూడా సోషల్ మీడియాలో ఈ పాట వైరల్ కావడాన్ని పరిగణలోకి తీసుకొనీ బాధ్యుల పై ఎస్సీ ఎస్టీ,అట్రాసిటీ కేసుతో పాటు సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అన్నారు.



# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు

## దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 10(ప్రజాతీర్పు ):**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి పర్యటించారు. ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణం, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జనగణన లో ఓ బీసీ ల గణన చేపటనందుకు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాలు

**(దండే భూమన్న మంచిర్యాల ప్రజా తీర్పు) మే 10**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో బీసీ సంఘాల నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన జనగణన లో ఓ బీసీ ల కులగణన చేపట్టనందుకు నిరసనగా ఓ బీసీ ల కులగణన చేపట్టాలనే డిమాండ్ తో బీసీ సంఘాల నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అదే విధంగా హైదరాబాద్ లో ప్రభుత్వ సలహాదారులు మాజీ ఎంపీ వి హనుమంత రావు గారు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన లో ఓ బీసీ ల కాలమ్ ను కూడా చేర్చాలనే డిమాండ్ తో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మంచిర్యాల జిల్లా బీసీ సంఘాలు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసాయి. బీసీ ల లెక్కలేని జనగణన తో ప్రయోజనం లేదని బీసీ కులాల వారీగా గణనన లేకుండా చేసే సర్వే నిరర్థకం అని, గత ఏడాది కేంద్ర కాబినెట్ మీటింగ్ లో సమగ్ర కుల గణన చేపడతామని ప్రకటించిన బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం జనగణనలో బీసీ ల సమగ్ర కుల గణన చేపట్టకపోవడం పట్ల దేశంలోని 80 కోట్ల మంది గత 79 సంవత్సరాలుగా సంపద సృష్టి కర్తలైన బీసీ లు వెనుకబడిన తరగతులు ఆర్థికంగా , సామాజికంగా, రాజ్యాధికారం లో వాటాకు నోచుకోలేకపోతున్నారని బీసీ లకు గత 79 సంవత్సరాల నుండి అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పడికైనా దేశ వ్యాప్తంగా చేపడుతున్న జనగణన లో బీసీ ల సమగ్ర కుల గణన కూడా చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఎడల రాబోయే రోజుల్లో బీసీ సమాజం అంత ఏకమై బీసీ వ్యతిరేక పార్టీలకు మా ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా విస్తృత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**(నారకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) మే 10**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ నగేశ్వర స్వామి ఆలయం మరియు హనుమాన్ ఆలయాల్లో మే 12, 2026న జరగనున్న హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయాల శుద్ధి కార్యక్రమాలు, రంగులు వేయడం, రంగురంగుల పూలతో ప్రత్యేక అలంకరణలు నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతి ఏర్పాట్లపై భీమేశ్వర సదన్ కాన్ఫరెన్స్ హాల్లో ఆలయ ఉద్యోగులతో దేవస్థానం ఈవో శ్రీమతి రమాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లడ్డు కౌంటర్లు, త్రాగునీటి సౌకర్యం, ప్రత్యేక డ్యూటీలు, అన్నదానంలో భోజనాలు, ఉచిత పులిహోర పంపిణీ, నీడ టెంట్లు, గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణం మరియు పార్కింగ్ ప్రాంతాల్లో పారిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఆన్‌లైన్ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించిన ఈవో, హనుమాన్ జయంతి సందర్భంగా చిన్న జయంతి, పెద్ద జయంతికి కొండగట్టు వెళ్లే ముందు అనేక మంది భక్తులు వేములవాడకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో ఏ పండుగ జరిగినా భక్తులు వేములవాడకు వచ్చి మొక్కులు చెల్లించుకుని ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. వచ్చే భక్తులతో మర్యాదగా మాట్లాడి, వారికి ఎదురయ్యే ఇబ్బందులను తెలుసుకుని అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ, ఈఈ, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవి లక్ష్మీనరసయ్య

**గోదావరిఖని ,(ప్రజాతీర్పు) ,మే 10:**

మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవి లక్ష్మీనరసయ్యను నియమించినట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు డా. పసుల రాంమూర్తి తెలిపారు. గోదావరిఖనిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా. పసుల రాంమూర్తి మాట్లాడుతూ మాల మహానాడు ఆశయ సాధనలో దేవి లక్ష్మీనరసయ్య చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం, ఎస్సీ హక్కుల పరిరక్షణ కోసం సంఘం చేపడుతున్న ఉద్యమాలకు ఆయన సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన దేవి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ పసుల రాంమూర్తి చూపిన మార్గంలో పనిచేస్తూ మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని దేవి లక్ష్మీనరసయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



## న్యాయబద్ధమైన ప్రగతిశీలన సమాజాన్ని మించిన మహనీయుడు అంబేద్కర్...

### రంగధాములపల్లి సర్పంచ్ జెల్ల అఖిల అనిల్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే10**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ” కార్యక్రమం నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ దంపతులు, జెల్ల అఖిల అనిల్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంబేద్కర్ దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం అన్ని, న్యాయబద్ధమైన ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి అంబేద్కర్ విద్యాభ్యాసంలో కూడా అసాధారణ ప్రతిభ చూపించారు. ఆయనకు 64 సబ్జెక్టులపై పట్టు ఉండేది. అలాగే 9 భాషల్లో నైపుణ్యం సంపాదించారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 21 సంవత్సరాలు చదువుకున్నారు మహా గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ?ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాంగేమ్ కళ్యాణ్,రంగధామునిపల్లి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుంటుకుల మహేందర్, కాలభైరవ ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు నలువాల హరీష్, రంగనాయక స్వామి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు వేములవాడ మల్లేష్,రంగనాయక ఆలయ కమిటీ కోశాధికారి సంతోష్ కుమార్,బాబు జగ్జీవన్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం నరసయ్య,పడాల తిరుపతి, బక్క శెట్టి తిరుపతి,తో పాటు పలువురు అంబేద్కర్ వాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్ఫింగ్ మూర్ఖునికి జైలు శిక్ష


- 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు
- వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తే చర్యలు... హుస్నాబాద్ సీఐ శ్రీను

**హుస్నాబాద్ మే 10 ప్రజాతీర్పు**





విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగి ఫోటోలు సేకరించి మార్ఫింగ్ చేస్తున్నాడని విద్యుత్ శాఖ డిఈ కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై లక్ష్మారెడ్డి కేసు నమోదు చేయగా విచారణ జరిపిన అనంతరం మూడవరోజు సిఐ శ్రీను హుస్నాబాద్ మెజిస్ట్రేట్ ముందు నిందితుని హాజరు పరిచారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లి కుదుర్ల గ్రామానికి చెందిన శ్రీ బద్రి మహేష్(39) హుస్నాబాద్ విద్యుత్ కార్యాలయంలో పనిచేసే తోటి ఉద్యోగుల బంధువుల వాట్సప్ స్టేటస్ ఫోటోలు సోషల్ మీడియాలో వచ్చే ఫోటోలు సేకరించి ఫోటో ఎడిటర్ సాఫ్ట్వేర్ ద్వారా అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నాడని విచారణలో తేలడంతో హుస్నాబాద్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించింది. నిందితుని సిద్దిపేట జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ఇతరుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## జల్‌పల్లి సర్కిల్-17లో జిహెచ్‌ఎంసి సూపర్వైజర్ బుడుమాల కుమార్ జన్మదిన వేడుకలు

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.10**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ శంషాబాద్ జిహెచ్ఎంసి65 డివిజన్ జల్ పల్లి సర్కిల్17 జిహెచ్ఎంసి సూపర్వైజర్ బుడుమల కుమార్ తన జన్మదిన వేడుక సందర్భంగా కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు నా కార్మికుల తో కలిసి నిర్వహించినందుకు ఎంతో సంతోష ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలి: వీరధర్మజ స్వామి

- హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుంది: ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
- గోపినగర్ లో వైభవంగా హిందూ మహా సమ్మేళనం
- పరిసర కాలనీలు, బస్తీలకు చెందిన 3000 మంది హిందువుల హాజరు
- కాషాయమయమైన బీసీ హాస్టల్ ప్రాంగణం



**శేరిలింగంపల్లి, మే 10 (ప్రజాతీర్పు)**

భారతదేశంలో ప్రత్యేకంగా హిందూ సమ్మేళనాలు చేసుకోవాల్సిన పరిస్థితికి హిందువులు చేరుకోవడం బాధాకరమని వీరధర్మజ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో హిందూ మహా సమ్మేళనం వైభవంగా జరిగింది. గోపినగర్, బాపూనగర్, నెహ్రూనగర్, ప్రశాంత్ నగర్, ఆదర్శ్ నగర్, డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, ఆలిండ్ సొసైటీ లకు చెందిన దాదాపు 3,000 మంది హిందువులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కర్చర్ల ఎల్లేష్, మారబోయిన రవి యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతకింది రవీందర్ గౌడ్, ఆస్ట్రేలియాలో ఎంపీగా పోటీ చేసిన ప్రముఖ బిల్డర్ నిఖిల్ రెడ్డి, సాయి జ్యోతి కన్స్ట్రక్షన్స్ అధినేత రమణమూర్తి, ప్రచార రథం సమకూర్చిన దొంతి సత్యనారాయణ గౌడ్ లను హిందూ సమ్మేళనం కార్యచరణ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ముఖ్యఅతిథి, సిద్దిపేట జిల్లా వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి వారు మాట్లాడుతూ కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కుల ప్రాంత వర్గ వర్ణ రాజకీయాల కారణంగా హిందువుల్లో ఐక్యత దెబ్బతింటున్నదని అన్నారు. సమస్య తన వరకు వస్తే తప్ప హిందువుల్లో చైతన్యం రాని పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. మనదేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయి, హిందువుల కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ అంటూ లేదని, అన్ని పార్టీలు కూడా ప్రత్యేక వర్గాల కోసం మోర్చాలు నడిపిస్తున్నాయని చురకలంటించారు. లవ్ జిహాద్ నుండి మన హిందూ యువతులను రక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే ఉందని సూచించారు. గోపినగర్ లోని గోవర్ధనగిరి పై శ్రీరాముని భవ్య మందిర నిర్మాణాన్ని చేపట్టాలని, తన వంతు బాధ్యతగా కోటి రూపాయల విరాళాలను సేకరిస్తానని బస్తీ వాసులకు వారు అభయమిచ్చారు. అనంతరం ముఖ్యవక్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధిపతి, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పూర్వ కార్యదర్శి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుందని అన్నారు. నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా అఖండ భారత దిశగా అడుగులు వేయాలని, ఓపికతో పోరాడితే ఏదైనా సాధ్యమని అన్నారు. మహిళా వక్త సీనియర్ జర్నలిస్టు, సీత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు దేవికా రెడ్డి మాట్లాడుతూ.. పసిప్రాయం నుంచే పిల్లలకు సద్బుద్ధులు నేర్పాలని, ఆడపిల్లలకు మన హిందూ సాంప్రదాయం ప్రకారం కట్టు బొట్టు ఉండేటట్టు చూడాలన్నారు. పుట్టినరోజు వేడుకల్లో కేక్ కటింగ్ సంప్రదాయాన్ని నిరోధించాలని సూచించారు. సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య కుసుమ డాన్స్ అకాడమీ గురువు లక్కాకుల సుమలత శిష్య బృందం కూచిపూడి నృత్యంతో.. కేఎల్ఎన్ స్వామి బృందం భగవద్గీత పఠనంతో.. శివ బృందం హనుమాన్ చాలీసా పారాయణంతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం కార్యాచరణ కమిటీ గౌరవాధ్యక్షులు గోపీనాథన్ పిళ్లై, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాట నరసింహ గౌడ్, బెజగం కేశవులు, సలహాదారులు పూజల ప్రభాకర్, చింతకింది గోవర్ధన్ గౌడ్, రమణీయమ్మ, రాజేశ్వరమ్మ, ప్రతినిధులు రవీందర్ రెడ్డి, రంగా గౌడ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, నాగేశ్వరరావు, లచ్చుమొళ్ల పాండు గౌడ్, గోపాల్ యాదవ్, పవన్ గౌడ్, ప్రభాకర్, జగదీష్, అశోక్, సత్యనారాయణ, నరసింహ, రాజు, నిర్మల్ కుమార్, సుధాకర్, జయశంకర్, పంచాక్షరి, మధుకర్, సుమన్, అంబ చారి, అనిల్ వివిధ పార్టీల నాయకులు బస్తివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 10**

మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లాలోని దండేపల్లి మండలం తాళ్లపేట్, నాగసముద్రం, మాకులపేట్, లింగాపూర్, మామిడిపల్లి-1, మామిడిపల్లి-2, దండేపల్లి వరి కొనుగోలు కేంద్రాలు, లింగాపూర్ గోదాంను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం లోడింగ్ పనులను మరింత వేగవంతం చేయాలని, రైతులు ఎక్కువసేపు నిరీక్షించకుండా వెంటనే లారీలలో లోడింగ్ పూర్తి చేయాలని తెలిపారు. ఎలాంటి అలసత్వం లేకుండా కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, సంచులను నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా నింపాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. దండేపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాల కొరతపై స్పందించి బెల్లంపల్లి ఏఎంసీ గోదాం నుండి కొత్త తూకం యంత్రాలను వెంటనే తెప్పించాలని నిర్వాహకులకు సూచించారు. మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన లారీలు అందుబాటులో ఉండేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సమన్వయంతో తీసుకోవాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, తహసిల్దార్ రోహిత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారి విజయ్ ప్రసాద్, డీపీఎం శంకరయ్య, ఏపీఎం, స్థానిక సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కల్లెడ లో వైభవంగా బెజ్జంకి సతీష్ మాదిగ కుమారుడి వివాహం

### హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్,నేతలు.

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే10**

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ కుమారుడు అభిషేక్ వివాహ మహోత్సవం జగిత్యాల రూరల్ మండల పరిధిలోని కల్లెడ లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ వేదిక వద్ద నూతన వధూవరులను ఎమ్మార్పీఎస్ నేతలు కలిసి, పూలమాలలతో అభినందించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాదిగ జాతి హక్కుల పోరాటంలో మరియు పార్టీ బలోపేతంలో బెజ్జంకి సతీష్ మాదిగ చేస్తున్న సేవలను కొనియాడారు. ఆయన కుటుంబంలో జరుగుతున్న ఈ వేడుకలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. వధూవరులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, బొల్లె అనిల్, జగిత్యాల మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సెన్సేస్ 2027 సర్వే ప్రారంభం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )మే 10**

రేపటి నుండి సెన్సేస్ 2027 సర్వేలో భాగముగా మొదటి దశలో ఇండ్ల లెక్కింపు ప్రక్రియ ఇల్లంతకుంట మండలము యందు అన్ని గ్రామములలో మొదలు అవుతున్నది, ఇట్టి విషయములో ఇల్లంతకుంట మండల మరియు గ్రామాల ప్రజలు అందరు ఇట్టి సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించగలరని మండల తహసీల్దార్ సురేష్ తెలియజేసారు.

# మొక్కజొన్న ,జొన్న, వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

- రైతులకు నష్టం జరగకుండా చూడాలనీ డిమాండ్
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయండి
- దుర్గం నూతన్ కుమార్
- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**(కపిల్ వాఘ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 10**



జొన్న, మొక్కజొన్న, వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం చేయకుండా చూడాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్, కార్యాలయం ముందు జరిగే ధర్నాలు జయప్రదం. చేయాలని కోరుతూ సిపిఐఎం నిర్మల్ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐఎం నిర్మల్ జిల్లా కార్యదర్శులకు సభ్యులు దుర్గం నూతన్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,డాకూర్ తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారాం, నాయకులు,పానగంటి నరేష్ కుమార్,పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించివరి,మొక్కజొన్నజొన్న కొనుగోలు చేయడంలో ఆలస్యం చేయడంతో ఇప్పటికే అనేక మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకాల వర్షాలు వలన దాన్యం నానిపోయి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కాలయాపన చేయడం సరైన యంత్రాంగాన్ని, నియమించకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది.రైతు పంట పండించడం కంటే అమ్ముకోవడంలోనే ఎక్కువఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సరైనటువంటి ధరలను ప్రభుత్వం చెల్లించడం లేదు.పండిన ధాన్యాన్ని సమయానికి కొనుగోలు చేయడంలో వైఫల్యం చెందుతూనే ఉన్నది. వరి ధాన్యం తరుగు పేరిట రైస్ మిల్లర్స్ 40 కేజీల బస్తాకు రెండు నుంచి మూడు కేజీలు అదనంగా తూకం వేసి రైతులను మోసం చేస్తూనే ఉన్నారు .బి ఆర్ ఎస్ పాలనలో జరిగినటు వంటిదే నేడు కాంగ్రెస్ పాలనలో కొనసాగు తున్నది.పాలకులు ఎవరైనా రైతుల సమస్యల్ని పరిష్కరించే తీరు ఒకే విధానంలో కొనసాగుతుంది. ప్రభుత్వ యంత్రాం గాన్ని పటిష్టం చేసి రైతాంగానికి నష్టం జరగకుండా కొనుగోలు చేయాలని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిస్తున్నాం.

# ప్రజా ఆరోగ్య బాధ్యత ఎవరిది?

- దుమ్ముగూడెం లో విచ్చలవిడిగా కల్తీ మద్యం
- సిండికేట్ కి జి హుజూర్ అంటున్న ఎక్సైజ్ శాఖ
- పత్రికలలో కథనాలు వచ్చిన విచారణ శూన్యం

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 10**

ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య బాధ్యత అధికారులకు పట్టడం లేదా అంటే అవునని చెప్పాలి..... ఏజెన్సీ ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని ధనార్జనే లక్ష్యంగా విచ్చలవిడిగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న పట్టించుకుండే నాధుడే కరువయ్యారు. గిరిజనుల అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకొని సిండికేట్ మాఫియా కోట్లు సంపాదిస్తున్న వాళ్లకి జీ హుజూర్ అంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో మద్యం వ్యాపారులు సిండికేటుగా మారి విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు తీవ్ర విఘాంతాన్ని కలిగిస్తున్న విషయం తెలిసిందే. పచ్చని పల్లెలలో మద్యం సృష్టిస్తున్న విధ్వాసంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్న అడిగే నాధుడే లేరని మండల ప్రజలు వాపోతున్నారు. బెల్ట్ షాపులను అరికట్టకపోగా మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కనీస విచారణ సైతం చేపట్టడం లేదని తెలుస్తుంది. బ్రాండెడ్ బాటిల్ల సీలు తీసి చీప్ లిక్కర్లను మిక్స్ చేసి ప్రజా ఆరోగ్యానికి గండి కొడుతూ లక్షల రూపాయలు గడిస్తున్న వాల్ ఇచ్చే మామూలతో సంతృప్తి పడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రజా ఆరోగ్యానికి గాలికి వదిలేస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.



**పత్రికలలో కథనాలు వచ్చిన విచారణ శూన్యం.....!**

మద్యం మాఫియా పై గత పది రోజుల నుండి వివిధ పత్రికలతో పాటు పలు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా కథనాలు వెలుబడుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు గానీ పోలీస్ శాఖ అధికారులు గానీ మాకేం సంబంధం ఉన్నట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం జిల్లా స్థాయి అధికారులైన పత్రిక కథనాలపై స్పందిస్తారంటే స్థానిక అధికారులకు లేని బాధ మాకెందుకు అన్నట్టుగా తప్పించుకుంటున్నారు. నూతన మధ్య వ్యాపారం ప్రారంభమైన నాటి నుండే దుమ్ముగూడెం మండలంలో ఎమ్మార్పీ రేట్లు రెండింతలు అదనంగా విక్రయాలు జరుపుతున్నారు. అంతేకాకుండా ఒడిస్సా ఛత్తీస్గఢ్ నుండి నాసిరకపు జీరో సరుకు సైతం తీసుకువచ్చే ఏజెన్సీ ప్రజలకు అంట కడుతున్నారు అన్న ఆరోపణలు వినపడుతున్న ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదు. ఇటీవల కల్తీ మద్యం విక్రయిస్తున్నరని పలు ప్రజాసంఘాలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఆ శాఖలో ఉలుకు పలుకు లేదని తెలుస్తుంది. దుమ్ముగూడెం మండలంలో విచ్చలవిడిగా చెలరేగిపోతున్న మద్యం మాఫియా పై స్థానిక అధికారులు స్పందించకపోతే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసేందుకు పలువురు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది. సుదీర్ఘకాలంగా ఒక వ్యక్తి కనుసైగల్లోనే ఈ మద్యం మాఫియా రాజ్యమేలుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతగాడికి ఉన్న పలుకుబడి తోనే పలు రాజకీయ పార్టీలను సైతం మ్యారేజ్ చేసి పబ్బం గడుపుకుంటున్నారని తెలుస్తుంది. పార్టీల ముడుపులిచ్చి విచ్చలవిడి మద్యం వ్యాపారని కొనసాగించడం పై పలు రాజకీయ పార్టీల కింద స్థాయి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. ప్రధాన అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు మద్యం మాఫియా పై స్పందించకపోవడంతో ఆ పార్టీలో ఉన్న మహిళా కార్యకర్తల సైతం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. మద్యం మాఫియా కి తలవంచితే భవిష్యత్తులో ప్రజలు క్షమించాలని ఇకనైనా రాజకీయ పార్టీలు సిండికేట్ దందాపై స్పందించాలని ద్వితీయ స్థాయి కార్యకర్తలు నాయకుల వద్ద తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. ఏదైనాప్పటికీ దుమ్ముగూడెం మండలంలో కొనసాగుతున్న మద్యం సిండికేట్ దందా అధికారులనే కాక రాజకీయ పార్టీలను సైతం వివాదాల్లోకి లాగుతుందని చెప్పాలి. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మధ్య మాఫియాకు అడ్డుకట్ట వేయకపోతే రాజకీయ పార్టీల నుండి కూడా పోరాటాలు ప్రారంభమయ్యే అవకాశం స్పష్టంగా కనబడుతుందని తెలుస్తుంది.

## టీఎంసీలో అసమ్మతి మమత, అభిషేక్ బెనర్జీలపై తిరుగుబాటు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పరాజయం పాలైన తరువాత ఆ పార్టీలో మునుపెన్నడూ లేని స్థాయిలో అసమ్మతి వ్యక్తం అవుతున్నది. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ సహా పార్టీ అగ్రనాయకత్వపై సొంత పార్టీ నేతలే తిరుగుబాటుకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్న కారణంతో శనివారం ముగ్గురు అధికార ప్రతినిధులను ఆరేండ్లపాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయినప్పటికీ వారిలోని తిరుగుబాటు ధోరణి తగ్గడం లేదని తెలుస్తున్నది. టీవీ డిబేట్లలో పార్టీ వాణిని బలంగా వినిపించే అధికార ప్రతినిధి రిజు దత్తా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సువేందుపై తాను చేసిన అసభ్యకర వ్యాఖ్యలు టీఎంసీ నాయకత్వం ఒత్తిడి, బెదిరింపుల మేరకే చేశానని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై వివరణ ఇచ్చేందుకు క్రమశిక్షణ సంఘం ముందు హాజరు కావాలని టీఎంసీ ఆదేశించినా ఆయన వెళ్లలేదు. మాజీ క్రికెటర్, మమత క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసిన మనోజ్ తివారీ సైతం పార్టీ నాయకత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం ఒక్కో అభ్యర్థి నుంచి రూ.5 కోట్లు డిమాండ్ చేశారని, తాను అంత డబ్బు ఇచ్చేందుకు నిరాకరించానని తెలిపారు.




## మూడేండ్లలో వెయ్యిమంది ఉద్యోగుల తొలగింపు

**నైతిక విలువలు పాటించనందుకు ఎయిర్ ఇండియా వేటు**

న్యూఢిల్లీ: సంస్థ నిబంధనలు ఉల్లంఘించి, నైతిక విలువలకు తిలోదకాలిచ్చారనే కారణంతో ఏకంగా వెయ్యిమందికిపైగా సిబ్బందిపై ఎయిర్ ఇండియా వేటు వేసింది. టాటా గ్రూప్ చేతికి ఎయిర్ ఇండియా వెళ్లిన తరువాత భారీ ప్రక్షాళన జరుగుతున్నట్లు తెలుస్తున్నది. విమానాల్లోని వస్తువులను దొంగిలించడం, ప్రయాణికుల అదనపు లగేజీకి ఎటువంటి రుసుము తీసుకోకుండానే అనుమతించడం తదితర ఆరోపణల దరిమిలా ఈ చర్యలు తీసుకున్నట్లు సీఈవో తెలిపారు. సిబ్బంది ఎల్లప్పుడూ నిజాయితీగా మెలగాలని సూచించారు. ఎంప్లాయీ లీజర్ ట్రావెల్ విధానాన్ని వందలాది మంది సిబ్బంది దుర్వినియోగం చేసినట్లు యాజమాన్యం గుర్తించింది.

# అఖిలభారత ఐక్య రైతు సంఘం కేంద్ర ప్రథమ మహాసభలు

- మే 11,12,13- 2026 ఇల్లందు పట్టణం,కొత్తగూడెం జిల్లా

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 10**



ఇల్లందు :దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమల్లో కూరుకుని పోయింది. రైతులు విత్తనం నాటినప్పటినుండి పంట కోత చేతికి వచ్చేవరకు ఆవేదన భరితమైన సమస్యలతో సతమతమవుతున్నారు. తీరా మార్కెట్ కు తీసుకొని వెళ్ళిన కొనుగోళ్లసమస్యనుఎదుర్కొంటు న్నారు. పంట రుణాలు అవసరమైనంత లభించకపోవడం వలన ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల పాలవుతున్నారు. అధిక వడ్డీలను తీర్చలేక అప్పుల పాలవుతున్నారు. రుణ వేదనతో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు.ఏ పంట చేతికి వచ్చినప్పుడు మార్కెట్లో అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అనేది తలపిస్తూనే ఉంటుంది. ప్రభుత్వం కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) నిర్ణయించి వదిలేస్తున్నది. అవి కూడా సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన చేయడం లేదు.ఏఏ కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించడానికి నిరాకరిస్తూ వస్తున్నది. రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక నష్టపోయి వ్యవసాయాన్ని వీడియో పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వ్యవసాయ నుండి బయటపడిన రైతులు కూలీలుగా మారుతున్నారు వలస వెళ్లి భవన నిర్మాణ వలస కూలీలుగా తయారవుతున్న. కొంతమంది రైతులు ఆత్మాభిమానాన్ని చంపలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతన్న ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే. వ్యవసాయ సంక్షోభం ఆహార భద్రతకు దేశ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు లాంటిది. అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఈ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో అనేక దేశాల పైన దురహంకారపూరిత వైఖరిని తీసుకున్నాడు. ట్రంప్ కు ప్రియమైన స్నేహితుడు నరేంద్ర మోడీ. అయినా మన దేశంపై,వ్యవసాయ రంగంపై ఎలాంటి సుంకాల తగ్గింపు జరగటం లేదు. ఏకపక్షంగా సుంకాలు విధిస్తూనే పోతున్నాడు. మితిమీరిన సుంకాల వలన భారత వ్యవసాయ ఎగుమతులు తగ్గిపోతాయి. జీరో సుంకంతో భారతదేశంలోకి ఆ దేశ ఎగుమతులను ఈ దేశంలోకి దిగుమతి చేసుకోవడం వలన స్థానిక వ్యవసాయ ఉత్పత్తులు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఇప్పటికే పత్తిపై దిగుమతి సుంకాన్ని తగ్గించడం వలన 2025 ఖరీఫ్ లో రైతులు సరైన ధరలు లేక విలవిలలాడినారు. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు మధ్య ఆశయాలు సృష్టించిన యుద్ధం వలన కేవలం ఇలానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ సంక్షోభం నెలకొన్నది. ఈ సంక్షోభం అన్ని రంగాలతో పాటు వ్యవసాయ రంగాన్ని కూడా కుదేలు చేయనున్నది. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం కూడా వ్యవసాయ సంక్షోభానికి కారణం అవుతున్నది. వచ్చే ఖరీఫ్ సీజన్ మరింత దుబ్బరంగా మారునున్నది. ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. రైతాంగం పోరాటాల ద్వారా వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఏఐయుకేఎస్ నాయకత్వం అనేక పోరాటాలకు ఇప్పటికే నాయకత్వం వహించి ఉన్నది. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తో కూడా కలిసి పని చేసింది. విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు,పంట రుణాలు సకాలంలో అందించాలని ప్రతి సంవత్సరం వ్యవసాయ ఆరంభంలోనే ఆందోళనలు అనేక దఫాలుగా చేసింది. సాగునీటి సౌకర్యం కొరకు అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉన్నది. అడవిలో పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్నా గిరిజనులకు సంఘం అండగా ఉంటుంది. అయినా అడవి అధికారులు బట్టలు లేవని నెపంతో గిరిజన రైతాంగం పై జులుం చలాయిస్తున్నారు.పంటల కొనుగోలు సమయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నప్పుడు సంఘం రైతాంగానికి అండగా నిలిచి పోరాడుతూనే ఉన్నది. అకాల వర్షాలకు పంటలు నష్టపోయినప్పుడు నష్టపరిహారం కోసం ఆందోళనలు చేస్తున్నది. ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు అతి తక్కువ నష్టపరిహారంతో సరి పెడితే నిర్వాసితుల తరుపున పోరాటాలు నిర్వహిస్తున్నది. సీతారామ ప్రాజెక్ట్ నీరు ఇల్లెందుతో సహా జిల్లాకు సంపూర్ణంగా అందించుటకు చర్యలు తీసుకోవాలని పోరాడుతున్నది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 500 సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాక ఏర్పడి పోరాడుతున్నాయి.ఏ ఇందులో కూడా భాగస్వామి సంఘంగా ఉన్నది. ఎస్ కే యం పోరాటం వలన కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చినది. దేశంలోని బడా కార్పొరేట్లకు కంపెనీలకు భూములను అప్పగించుటకు పాలకులు కోరుకుంటున్నారు. దీనివలన చిన్నా సన్నకారు రైతులు నష్టపోతున్నారు. ఈ విధానాలను మూడు చట్టాలు ఉపసంహరణ చేసినప్పటికీ మరో రూపంలో ప్రభుత్వాలు ముందుకు తెస్తున్నాయి. ఎస్ కే యం తో కలిసి ఏఐయుకేఎస్ ఈ విధానాలను తిప్పుకొట్టుటకు పూనుకున్నది. అలాంటి రైతు సంఘం మహాసభలు మే 11,12,13 తారీకుల్లో ఇల్లెందు పట్టణంలో జరుగునున్నాయి ఈ సభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండిముఖ్యంగా బెంగాల్, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా,అస్సాం ,త్రిపుర, ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాష్ట్రాలనుండి ప్రతినిధులు హాజరవుతారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కూడా స్వాహర్ధ ప్రతినిధులుగా పాల్గొంటారు. దేశంలోని వివిధ రైతు సంఘాలకు నాయకత్వం వహిస్తున్న ముఖ్య నాయకులు కూడా సభల్లో పాల్గొంటారు.ఈ సభలకు ముఖ్య అతిథులుగా రైతు సంఘం అఖిల భారత నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరవుతారు. ఇచ్చల రంగయ్య,విమల్ త్రివేది, కృష్ణ గోగ్రై, ఏఐయుకేఎస్ అఖిలభారత కన్వీనర్లు నాయకత్వం వహిస్తారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా రైతు పక్షపాతి వడ్డే శోభన్ రావు పాల్గొని తమ సందేశాన్ని ఇస్తారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నిర్వహణ ఏర్పాట్లు చూస్తున్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి ప్రసాద్ చంద్ర అరుణ నాయిని రాజు, అమర్లపూడి రాము బుర్ర వెంకన్న పాల్గొంటారు.ఈ సభల విజయవంతం చేసేందుకు ప్రజలు ప్రజాస్వామికవాదులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.



## మిత్రునికి ఆర్థిక సాయం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )మే 10**

గాలిపెల్లి హై స్కూల్ లొ 1997-1998పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ లొని వారి మిత్రుడు జవారిపేట గ్రామానికి చెందిన దామెర స్వామికి బీపీ ఎక్కువ ఐ నరాలు చితికి పోయి కరీంనగర్లోని ప్రైవేట్ హాస్పిటల్లో తలకు ఆపరేషన్ జరిగింది. వారితో చదువుకున్న మిత్రులు స్వామి ఆర్థిక పరిస్థితి మంచిగా లేకపోవడంతో మిత్రులు స్పందించి 66000 రూపాయలు జమ చేసి ఇవ్వడం జరిగిందిఈ బ్యాచ్ లొని మిత్రులు సిద్ధంవేణు,మల్లెంకి శ్రీనివాస్, కాసం మహేష్ కుమార్, మెరుగు రాజేష్, మెరుగు రాజ్ గౌడ్,ముత్యం,సతీష్,.తార,మాధవి కవిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని మోడీ సభకు భారీగా తరలి వెళ్లినటేకులపల్లి బీజేపీశ్రేణులు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 10**

టేకులపల్లి :హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ప్రధాని నరేందర్ మోదీ బహిరంగ సభ కు టేకులపల్లి మండలం నుంచి భారీగా తరిలిన బీజేపీ కమలం దండు.. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో రావడమే ధ్యేయంగా కార్యకర్తలు అందరూ పని చేయాలని కోరుతూనము ఇ సభకు మండల నాకుకులుతేజవత్ శంబు నాయక్ , బాలాజీ, హతిరాం నాయక్, చిక్క వెంకటేశ్వర్లు , దారావత్ డ్రావ్ సింగ్,ధరావత్ బాల,కానుగుల జమాల్, భూక్యా రవి రాథోడ్, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో ఎవరు పెళ్లి చేసుకున్న పుస్తె మెట్టెలు అందజేస్తా = సర్పంచ్ దేశపాగ నరసింహ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.10**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో కల్వకోల్ పుష్పమ్మ దర్శన్ కుమారుడు ప్రథమ పుత్రుడు జైపాల్ వివాహం సందర్భంగా.. సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, కాశగోని జగదీష్ గౌడ్ దంపతులు మాజీ వార్డ్ సభ్యులు మరియు అభిబ్ సమక్షంలో పుస్తెమెట్టలు అందజేయడం జరిగింది.



## సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు రక్తదానం

**గోదావరిఖని, మే 10 (ప్రజా తీర్పు)**

అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసి ఓ మహిళ ప్రాణాలను కాపాడారు యైటింక్లైన్ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు సంతోష్. గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న పి. మౌనికకు 'ఏ పాజిటివ్' రక్తం అత్యవసరంగా అవసరమవడంతో సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్వల్ దుర్గం నగేష్ సోషల్ మీడియా ద్వారా రక్తదాతల కోసం విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపుకు స్పందించిన సంతోష్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. దీంతో బాధితురాలికి సకాలంలో రక్తం అందించి ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేశారు. ఈ సందర్భంగా డా. దుర్గం నగేష్ మాట్లాడుతూ.. రక్తదానం మహాదానమని, ఒకరి ప్రాణాన్ని కాపాడడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. సమాజంలో యువత సేవాభావంతో ముందుకు రావాలని కోరారు. ఉపాధ్యాయుడు సంతోష్ చేసిన సేవ అందరికీ ఆదర్శమని కొనియాడారు. సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యవసర రక్తదానం, పేదలకు వైద్యసాయం, అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు ఆర్థిక సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లక్ష్మణ్, శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలాస నౌకలో నోరో వైరస్ కలకలం

హంటా వైరస్ తర్వాత ఇప్పుడు నోరోవైరస్ కలకలం రేపుతున్నది. కరీబియన్ ప్రిన్సెస్ క్రూయిజ్ నౌకలో నోరో వైరస్ కారణంగా వంద మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. డచ్ క్రూయిజ్ షిప్‌లో హంటా వైరస్ వ్యాప్తి చెందిన సమయంలోనే మరో వైరస్ వ్యాప్తి చెందడం ఆందోళన కలిగిస్తున్నది. నోరో వైరస్ వ్యాపించిన నౌకలో 3,116 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బంది ఉన్నారని.. వైరస్ బారిన పడిన వారికి వాంతులు, అతిసారం లక్షణాలున్నాయని నౌకా సిబ్బంది తెలిపా రు.

# బాసర ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు

- దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పనుల పరిశీలన

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 10**



నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి ఆదివారం పర్యటించారు. ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం, మహంకాళి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు, మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా,అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు




## గల్ఫ్ పరిణామాలు కీలకం!

దేశీయ స్టాక్ మార్కెట్లపై ఈ వారం కూడా గల్ఫ్ పరిణామాల ప్రభావమే ప్రధానంగా కనిపించనున్నది. అమెరికా-ఇరాన్‌ల తీరు.. మదుపర్లను కొనుగోళ్లు, అమ్మకాల మధ్య ఊగిసలాడేలా చేస్తున్నది. తీవ్ర ఒడిదుడుకుల మధ్య గత వారం సెన్సెక్స్ 414.69 పాయింట్లు లేదా 0.53 శాతం పెరిగి 77,328.19 దగ్గర నిలిచింది. నిఫ్టీ 178.60 పాయింట్లు లేదా 0.74 శాతం పుంజుకొని 24,176.15 వద్ద స్థిరపడింది. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యు ద్ధం ఆగే దిశగా అడుగులు పడితే మార్కెట్లు పుంజుకోవచ్చు. అయితే ట్రంప్.. ఈ విషయంలో వెనక్కి తగ్గినట్టే తగ్గి మళ్లీ దుందుడుకు వైఖరిని ప్రదర్శిస్తుండటం, ఇరాన్ కూడా అదే రీతిలో స్పందిస్తుండటం.. శాంతి ఒప్పందానికి అవరోధాలుగా నిలుస్తున్నాయి. ఇరువైపులా సైనిక చర్యలకు సిద్ధమవుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ విజృంభిస్తున్నాయి. దీంతో అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం లేకపోలేదు. ఇక జనవరి-మార్చికిగాను ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాల ప్రభావం సైతం మార్కెట్ ట్రేడింగ్‌పై గట్టిగానే ఉండనున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులూ ప్రధానమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,500 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,400-24,700 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చనీ చెప్తున్నారు.





## కొత్త బంగారు పథకం మీ నగలను నగదీకరిస్తారా..

భారతీయ కుటుంబాల వద్ద 20వేల టన్నుల బంగారం ఉందని అంచనా. ఇదంతా వృథాగా ఇండ్లలోనే ఉంటున్నదని, దాన్ని ఆర్థిక వ్యవస్థలో భాగం చేయాలని మోదీ సర్కార్ ఎప్పట్నుంచో తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అయితే ఇప్పటిదాకా ఉన్న పథకాలతో ఆ ఆశయం నెరవేరలేకపోయింది. అందుకే సరికొత్తగా, ఆకర్షణీయంగా పసిడి నగదీకరణ పథకానికి రూపకల్పన జరుగుతున్నట్టు సమాచారం. ప్రస్తుత పథకంలోని లోపాలను సరిదిద్ది ఈసారి విజయవంతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా బంగారాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉన్నది. దేశీయ దిగుమతుల్లో ముడి చమురు తర్వాతి స్థానం పసిడిదే. ఈ దిగుమతులకు డాలర్లలోనే చెల్లించాల్సి వస్తున్నది. దీంతో దేశంలోని ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయి. పైగా రూపాయిపై ఒత్తిడి పెరుగుతున్నది. అందుకే ప్రభావవంతమైన పసిడి నగదీకరణ పథకానికి కేంద్రం రూపకల్పన చేస్తున్నదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. దీనికి ఆదరణ బాగుంటే రూపీపై ఒత్తిడి తగ్గుతుందని, దిగుమతుల బిల్లు దిగొస్తుందని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. మొత్తానికి మారిన ట్రెండ్‌ను అందిపుచ్చుకొని, ఆకర్షణీయ రాబడులు మదుపర్లకు అందించేలా సరికొత్త డిపాజిట్ ఆధారిత స్కీమ్‌ను తెస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇంట్లో నిరుపయోగంగా ఉన్న బంగారం ద్వారా ఆదాయాన్ని పొందే అవకాశం. నాణేలు, కడ్డీలు, నగలు ఇలా బంగారం ఏ రూపంలో ఉన్నా గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌లో భాగంగా బ్యాంకుల్లో డిపాజిట్ చేయవచ్చు. బ్యాంకుల్లోకి మన బంగారం వెళ్తుంది కాబట్టి స్టోరేజీ సమస్యలు ఎదురుకాబోవు. ఇది ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) మాదిరిగానే ఉంటుంది. దీనిపై వార్షిక వడ్డీ పొందవచ్చు. ఎఫ్‌డీ కాలపరిమితి తీరిన తర్వాత బంగారం రూపంలోగానీ, నగదు రూపంలోనైనా తిరిగి అందుకోవచ్చు.

### ఈసారి మార్పులేంటి?

ఇప్పుడున్న గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ ఆకట్టుకోలేకపోయింది. అయితే అందులోని లోపాలను సరిదిద్ది కొత్త పథకాన్ని రూపొందిస్తున్నారని చెప్తున్నారు. ఈ క్రమంలోనే మదుపర్లను ఆకట్టుకోవడానికి మరింత ఎక్కువగా రాబడులిచ్చే వడ్డీరేట్లు, ఇతర విధివిధానాలుండే వీలున్నది. అలాగే బ్యాంకుల ద్వారా సులభతర ప్రక్రియతో పసిడి నగదీకరణ పథకం అమలుకు ప్రయత్నిస్తున్నారు. అనువైన మొత్తాల్లో డిపాజిట్లు, పన్నులపై స్పష్టత ఇచ్చేలా కృషి చేస్తున్నారు. తద్వారా సాధారణ ప్రజానీకం సైతం స్కీమ్‌లో భాగస్వాములయ్యేలా చేయాలని కేంద్రం భావిస్తున్నది. ఇప్పుడున్న స్కీమ్ 1-3 ఏండ్లే. దీంతో కాలపరిమితిని పెంచనున్నారని సమాచారం.

### జీజేసీ మాటేంటి?

పసిడి నగదీకరణ పథకంలో సవరణలపై జరుగుతున్న చర్చల్లో అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి (జీజేసీ) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ), కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపింది. ఈ సందర్భంగా బ్యాంకింగ్, రిఫైనింగ్, జ్యుయెల్లరీ రంగాలతో చర్చల తర్వాత సిద్ధం చేసిన జ్యుయెల్లర్-ఇంటిగ్రేటెడ్ విధానాన్ని జీజేసీ సమర్పించింది. పథకంలో సేకరించిన బంగారాన్ని ఆర్థిక వ్యవస్థలోకి భౌతిక రూపంలో కంటే భౌతికేతర రూపం (డిజిటల్)లో తేవడంపై దృష్టిసారించాలని ఇందులో ప్రతిపాదించింది. మదుపర్ల ఆలోచనా సరళికి తగ్గట్టుగా బులియన్, నాణేలు, నగలను అన్నింటినీ కవర్ చేసేలా పథకం ఉండాలన్నది. మొత్తంగా ఓ ఆదాయ వనరుగా బంగారాన్ని ఇచ్చినవారికి పథకం ఉంటేనే విజయవంతం కాగలదని సర్కార్‌కు జీజేసీ చెప్పింది.

## సింగరేణి భవిష్యత్తుకు 9 కొత్త గనులు
### ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు గనుల ప్రారంభం

బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసం మరో 9 గనులను ప్రారంభించనుంది. ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు కొత్త గనులతోపాటు పాత గనుల సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ తొమ్మిది కొత్త ప్రాజెక్ట్‌లు చేపట్టేందుకు సంస్థ కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది. ఇప్పటికే కొత్తగూడెంలో వీకే కోల్‌మైన్ అనుమతులు లభించాయి. ఈ గని మట్టి తొలగింపు పనులు నడుస్తుండగా, త్వరలోనే బొగ్గు వెలికితీతను ప్రారంభించనున్నారు. కొత్త బొగ్గు గనులపై సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి సమీక్షను నిర్వహించారు. కొత్త ప్రాజెక్ట్‌లు అందుబాటులోకి వస్తే 20 ఏండ్ల పాటు బొగ్గు ఉత్పత్తి జరగనుందన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలో నాలుగు గనులు మూతపడుతుండగా, దీంతో 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనున్నది. దీంతో కొత్తగా ప్రారంభించే గనుల ద్వారా ఈ లోటును భర్తీచేసుకునే అవకాశమేర్పడనుంది.

## నేడు 11 నుంచి 17 వరకు పాఠశాలల్లో విద్యా వారోత్సవాలు

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద కార్యక్రమాల నిర్వహణ

**మంథని, మే-10(ప్రజాతీర్పు)**



పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నేడు 11 నుంచి 17 వరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కింద విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్లాస్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుండగా, విద్యార్థులకు అల్పాహారం కూడా అందించనున్నారు. విద్యతో పాటు సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. నేడు 11న ఫౌండేషన్ డే, సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటకం చేపట్టనున్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 12న ఎస్ఎస్‌సీ రీమిడియల్ క్యాంపులు నిర్వహించనున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించనున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసి హాజరు పర్యవేక్షించనున్నారు. 13న సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యార్థుల నమోదు, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించనున్నారు. 14న "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పీటీఎం నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలపై చర్చించనున్నారు. 15న లైబ్రరీ డే సందర్భంగా పఠన కార్యక్రమాలు, కథల పోటీలు, పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాట్లు పెంపొందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. 16న కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చిత్రలేఖనం, పాటలు, నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. 17న జిల్లా స్థాయిలో "విద్య విజయోత్సవం" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 540కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించనున్నారు. ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి రోజువారీ కార్యక్రమాల ఫోటోలు, హాజరు వివరాలు, నివేదికలను ఎంఆర్సీ మంథని కి సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి దాసరి లక్ష్మి సూచించారు.



## కాటం సత్యం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీనుబాబు

**రామగిరి, మే-10(ప్రజాతీర్పు)**

రామగిరి మండల కేంద్రంలోని సిఎన్‌సి కు చెందిన శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై కాటం సత్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటం సత్యం ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, రామగిరి మండల యువ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, యువజన నాయకులు సంతోష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీ 1000 హార్నెట్ ఎస్‌పీ బైకుల రీకాల్



హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన సీబీ 1000 హార్నెట్ ఎస్‌పీ మోటర్‌సైకిళ్లను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. చమురు పైపునకు సంబంధించి రెండు రకాల టెక్నికల్ సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకు న్నది్ౖరాతీఅఝతీఎ ౖ ావఔశీఅఝతీఎ ాఎష్ట్రశీశీౖఅస్త్ర (ఖ-12) సెప్టెంబర్ 30, 2024 నుంచి ఆగస్టు 22, 2025లోపు తయారైన ఈ మోటర్‌సైకిళ్లలో రెండు సాంకేతిక సమస్యలు గుర్తించినట్టు, దీంట్లో ఇంధన సరఫరా గొట్టం అమరికకు సంబంధించనదని, నిర్దిష్ట పరిస్థితుల్లో ఆ పైపు సరిగ్గా బిగించబడి ఉండేలా నిర్ధారించుకోవడానికి తనిఖీ అవసరమని గుర్తించి వెంటనే ఈ బైకులను వెనక్కి పిలిపించినట్టు తెలిపింది.

# ఈ రాబందు కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలె

- ఎద్దేడ్చిన ఎవుసం... రైతేడ్చిన రాజ్యం బాగుపడదు
- కేసీఆర్ పాలన మళ్ళీ రావాలె
- రసమయి బాలకిషన్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 10**



ఇల్లంతకుంట మండల కేంద్రం లో మరియు ముస్కాన్ పేట, గ్రామాలలో వడ్ల మక్కజొన్న కేంద్రాలను పరిశీలించి అనంతరం రసమయి మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చయకపోవడంతో పాటు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోయేగ తూకం వేయకపోవడంతో పాటు లారీలు రాకపోగా రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోతున్నారని అన్నారు మార్చి చివరి వారంలో వరి కోతలు ప్రారంభమవుతాయని తెలిసినా అధికారులు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారు అని అన్నారు పండించిన పంట కొనుగోలు చేసే నాధుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు విడుస్తున్న దుర్భర పరిస్థితులు మారాలి అని అన్నారుఆరుగాలం శ్రమించి, పండించిన పంట కల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో మార్కెట్ యార్డుల్లో పెట్టి రైతులు నానాకష్టాలు పడుతున్నారని అన్నారు.కేసీఆర్ హయాంలో కరోనా ఆపత్కాలంలో కూడా సరిపడా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పండించిన ప్రతీ గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుకు చేసారు ధాన్యం దళారులపాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుండె ఇప్పుడు పంటలు కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ తప్పించుకుంటుందని అన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పిట్టల్లా రాలుతున్నా ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని రైతులు పండించిన ప్రతీ గింజను ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వడ్లను రైస్ మిల్లులు తీసుకోవడం లేదు కొనుగోలు కేంద్రాల్లో తరుగు పెడుతున్నారు బీ-గ్రేడ్ పేరుతో ఎకరాకు రూ 700 రైతులు నష్టపోతున్నారు. బస్తాకు కిలో తరుగు, అటు రైస్ మిల్లుల్లో కటింగ్స్ ఇలా రెండు రకాలుగా రైతులను దోచుకుంటున్నారనిసన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, తీరా ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండి చేయి చూపారని ఒకవైపు బోనస్ ఎగ్గొట్టారు, మరోవైపు బీ-గ్రేడ్, తరుగు పేరుతో రైతులను నిలువునా దగా చేస్తున్నారని ఈ ప్రభుత్వంలో ఒక రైతు పంట అమ్ముకోవాలంటే.. తేమ చూడ్డానికి వారం, సంచుల కోసం వారం, కాంటాకు వారం, లారీలకు వారం, మిల్లులో దించుకోడానికి వారం అవుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంతక్షణమేవ్యవసాయంపై ఉన్న నిర్లక్ష్యాన్ని విడనాడాలి. యూరియాపై ఉన్న బ్యాన్ ను ఎత్తివేసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారువడ్లతో పాటు సన్ ఫ్లవర్, జొన్నలు మక్కలు, శనగలు తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలని అన్నారు లేకపోతే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బి ఆర్ ఎస్ పార్టీ తరపున గ్రామ గ్రామాన ధర్నాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, ముదుతల వెంకటేశం, కవటం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లు తెస్తేనే కొలువు..
# నిర్మల్ జిల్లాలో విద్యాసంస్థల ఇష్టారాజ్యం!

## నిర్మల్ జిల్లా విద్యా రంగంలో సంక్షోభం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 10**




నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు మరియు కార్పొరేట్ కళాశాలల్లో విద్యాబోధన కంటే వ్యాపారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు,వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులకు జ్ఞానాన్ని పంచి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులను యాజమాన్యాలు ప్రస్తుతం కేవలం మార్కెటింగ్ ఏజెంట్లుగా, మార్చివేస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి ముందే ఉపాధ్యాయులపై అడ్మిషన్ల భారాన్ని మోపుతూ,వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ విచిత్రమైన పరిస్థితి వల్ల జిల్లాలోని వేలాది మంది ప్రైవేట్ ఉపాధ్యాయుల జీవితాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ఉపాధ్యాయులపై అడ్మిషన్ల టార్గెట్లు,సాధారణంగా మే నెలలో ఉపాధ్యాయులు వేసవి సెలవులను ఎంజాయ్ చేయాల్సి ఉండగా, నిర్మల్ జిల్లాలోని పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రతి ఉపాధ్యాయుడు కనీసం 5 నుంచి 10 మంది కొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని,యాజమాన్యాలు కఠినమైన లక్ష్యాలను విధిస్తున్నాయి.ఈ టార్గెట్లను రీచ్ కావడానికి ఉపాధ్యాయులు మండుటెండల్లో కరపత్రాలు పట్టుకుని గ్రామాల వెంట, విద్యార్థుల ఇళ్ల వెంట తిరగాల్సి వస్తోంది. పాఠాలు చెప్పడంలో ఎంతటి ప్రతిభ ఉన్నా, అడ్మిషన్లు తీసుకురాకపోతే వారిని అసమర్థులుగా ముద్ర వేస్తున్న పరిస్థితి నెలకొంది.

### ఉద్యోగ భద్రత మరియు వేతనాల కోత

నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే టీచర్లకు ఉద్యోగ భద్రత అనేది మచ్చుకైనా కనిపించడం లేదు. అడ్మిషన్ల టార్గెట్ పూర్తి చేయని వారిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని యాజమాన్యాలు బాహాటంగా హెచ్చరిస్తున్నాయి. దీనికి తోడు ఆర్థిక వేధింపులు కూడా తోడవుతున్నాయి. అడ్మిషన్లు తీసుకురాని వారికి వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడమే కాకుండా, ఏడాదికి కేవలం 10 నెలల జీతం మాత్రమే చెల్లిస్తూ మిగిలిన రెండు నెలల



వేతనాన్ని ఎగ్గొడుతున్నారు. విద్యాశాఖ నిబంధనలు గాలికి వదిలేసి, టీచర్లకు ఈఎస్ఐ మరియు ఈపీఎఫ్ వంటి కనీస సామాజిక భద్రతా సౌకర్యాలను కూడా కల్పించడం లేదు.

### స్థానిక నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయం

జిల్లాలో సుమారు 201 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నప్పటికీ, వాటిలో స్థానిక అభ్యర్థులకు తగిన గుర్తింపు లభించడం లేదు.ప్రిన్సిపాల్ నుంచి ఇతర ఉన్నత స్థాయి పోస్టుల వరకు ఇతర రాష్ట్రాల లేదా పొరుగు జిల్లాల వారికే యాజమాన్యాలు అవకాశం కల్పిస్తున్నాయి.నిర్మల్ జిల్లాలోనే అర్హత కలిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్లు, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు వేల సంఖ్యలో ఉన్నా, వారిని కేవలం తక్కువ వేతనాలకే కింది స్థాయి పోస్టుల్లో వాడుకుంటున్నారు. కార్పొరేట్ సంస్థల ఈ 'ఇతర ప్రాంతాల వారికే ప్రాధాన్యత' విధానం వల్ల జిల్లాలోని విద్యావంతులైన యువత ఉపాధి కోల్పోయి కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

### విద్యాశాఖ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత

నిర్మల్ జిల్లాలో విద్య వ్యాపారంగా మారుతున్న తీరుపై విద్యార్థి సంఘాలు మరియు ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో జరుగుతున్న ఈ అక్రమాలను అరికట్టడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే రంగంలోకి దిగాలి. ఉపాధ్యాయులపై అడ్మిషన్ల భారాన్ని తగ్గించి, వారికి పని భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే, జిల్లాలోని విద్యాసంస్థల్లో స్థానిక అభ్యర్థులకే కనీసం 80 శాతం ఉద్యోగ అవకాశాలు దక్కేలా నిబంధనలు కఠినతరం చేయాలి.విద్యా వ్యవస్థను కాపాడాలంటే ఈ వ్యాపార ధోరణిని అరికట్టడం ఎంతైనా అవసరం.

# కృనాల్ కమాల్.. బెంగళూరు ఉత్కంఠ విజయం.. ముగిసిన ముంబై కథ

భారీ స్కోర్ల మ్యాచ్‌లతో విసిగిపోయిన ఐపీఎల్ అభిమానులకు ఆదివారం ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య రాయ్‌పూర్‌లో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్ల ఉర్రూతలూగించింది. ఆఖరి బంతి వరకూ నరాలు తెగే ఉత్కంఠ నడుమ సాగిన పోరులో ఆర్‌సీబీ.. 2 వికెట్ల తేడాతో ముంబైని ఓడించి రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపుబాట పట్టింది. స్వల్ప ఛేదనలో కృనాల్ పాండ్యా (46 బంతుల్లో 73, 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడటంతో లక్ష్యాన్ని బెంగళూరు సరిగ్గా 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి సాధించింది. మొదట భువనేశ్వర్ కుమార్ (4/23) బెంబేలెత్తించినా తిలక్ వర్మ (42 బంతుల్లో 57, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), నమన్ ధీర్ (32 బంతుల్లో 47, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించడంతో ముంబై 20 ఓవర్లలో 166/7 స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోగా ముంబై.. ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది.



### ఆదుకున్న తిలక్, నమన్

భువీ విజృంభణతో మూడు ఓవర్లు ముగిసేసరికే 3 కీలక వికెట్లు కోల్పోయిన ముంబైని తిలక్, నమన్ ఆదుకున్నారు. తన మొదటి ఓవర్లోనే రికెల్టన్ (2)ను ఔట్ చేసిన భువనేశ్వర్.. మరుసటి ఓవర్లో రోహిత్ (22), సూర్యకుమార్‌నూ పెవిలియన్‌కు పంపి ముంబైకి షాకిచ్చాడు. ఈ క్రమంలో తిలక్, నమన్ జోడీ 10 ఓవర్ల పాటు క్రీజులో నిలిచి ముంబైకి గౌరవప్రదమైన స్కోరును అందించింది. నెమ్మదిగా ఆడిన ఈ ద్వయం.. నాలుగో వికెట్‌కు 82 రన్స్ జోడించింది. రసిఖ్.. నమన్‌ను బౌల్డ్ చేయడంతో ముంబై కథ మళ్లీ మొదటికొచ్చింది. తిలక్, జాక్స్ (10) క్రీజులో ఉన్నా భారీ షాట్లు ఆడలేకపోయారు.

### కృనాల్ పోరాటం

స్వల్ప ఛేదనే అయినప్పటికీ బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆర్‌సీబీ సైతం బెంబేలెత్తింది. దీపక్ చాహర్ వరుస ఓవర్లలో కోహ్లిని డకౌట్ చేయడంతో పాటు పడిక్కల్ (12)ను వెనక్కి పంపగా కార్బిన్ బాష్.. రజత్ పాటీదార్ (8)ను ఔట్ చేయడంతో ఆర్‌సీబీ కష్టాల్లో పడింది. బెతెల్, కృనాల్ క్రీజులో ఉన్నా 12 ఓవర్లకు ఆ జట్టు స్కోరు 94/3 మాత్రమే. ఆ మరుసటి ఓవర్లోనే బాష్.. బెతెల్ పనిపట్టి ఆ జట్టుపై ఒత్తిడితెచ్చే యత్నం చేశాడు. కానీ ఆ తర్వాతి ఓవర్లో కృనాల్, జితేశ్ 16 రన్స్ రాబట్టి గేర్ మార్చారు. కృనాల్ అర్ధశతకం పూర్తయ్యాక బాష్ 16వ ఓవర్లో జితేశ్, డేవిడ్‌ను డగౌట్‌కు చేర్చి మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చేశాడు. చివరి 18 బంతుల్లో ఆ జట్టు విజయానికి 30 రన్స్ కావాల్సిన దశలో ఘజన్‌ఫర్ బౌలింగ్‌లో కవర్స్ వద్ద నమన్, తిలక్ సమన్వయ లోపంతో క్యాచ్ జారవిడిచారు. ఇదే అదునుగా కృనాల్.. రెండు సిక్స్‌లు బాదినా ఆఖరి బంతికి తిలక్‌కే క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 19వ ఓవర్లో బుమ్రా 3 పరుగులే ఇవ్వగా బవ.. షెఫర్డ్‌ను ఔట్ చేసి ముంబైలో ఆశలు రేపినా నాలుగో బంతిని భువీ సిక్స్‌గా మలవగా లాస్ట్‌బాల్‌కు రసిఖ్ (3లి) రెండు రన్స్ తీసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు.

### సంక్షిప్త స్కోర్లు

**ముంబై: 20 ఓవర్లకు 166/7 (తిలక్ 57, నమన్ 47, భువనేశ్వర్ 4/23, షెఫర్డ్ 1/18);**
**బెంగళూరు: 20 ఓవర్లకు 167/8 (కృనాల్ 73, బెతెల్ 27, బాష్ 4/26, చాహర్ 2/33)**



# దీపిక బృందానికి పసిడి

## ఫైనల్‌లో చైనాను చిత్తుచేసిన భారత రికర్వ్ జట్టు

ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్–2 టోర్నీలో భారత మహిళల రికర్వ్ జట్టు మరోసారి సంచలన ప్రదర్శనతో అదరగొట్టింది. వెటరన్ ఆర్చర్ దీపిక కుమారి నేతృత్వంలోని అంకితా భకత్, కుంకుమ్ మోహాద్‌తో కూడిన భారత బృందం.. ఫైనల్‌లో 5–4తో టైటిల్ ఫేవరెట్లుగా ఉన్న చైనాను ఓడించి స్వర్ణం గెలుచుకుంది. నాలుగు సెట్లలో ఇరుజట్ల స్కోర్లు 4–4తో సమమవగా షూటాఫ్ ద్వారా తేలిన ఫలితంలో భారత ఆర్చర్లు ఏకాగ్రత కోల్పోకుండా పసిడిని గురిచూసి కొట్టారు తొలి సెట్‌లో 54–53 (2 సెట్ పాయింట్లు)తో ఆధిక్యంలో నిలిచిన భారత అమ్మాయిలు.. తర్వాత రెండు సెట్లలో (52–55, 56–57 (చైనాకు 4 సెట్‌పాయింట్లు))తో వెనుకబడ్డారు. కానీ ఆఖరి సెట్‌లో 54–53తో భారత్ ఖాతాలో మరో రెండు సెట్ పాయింట్లు చేరడంతో షూటాఫ్ అనివార్యమైంది. షూటాఫ్‌లో దీపిక బృందం.. 28 పాయింట్లు స్కోరు చేయగా చైనా 26 మాత్రమే కొట్టగలిగింది. భారత రికర్వ్ మహిళల జట్టుకు మూడేండ్ల తర్వాత ఇదే తొలి పతకం. దీపికకు మాత్రం ప్రపంచకప్‌లలో ఇది ఏకంగా 12వ మెడల్. ఈ టోర్నీలో రికర్వ్ జట్టు ఏడు పతకాలు గెలువగా ఆ ఏడింటిలోనూ దీపిక ఉండటం గమనార్హం.



## చెన్నై పైపైకి.. లక్నోపై ఘనవిజయం..

# నాన్నా.. ఇది నీకోసం..

## చెపాక్‌లో దంచికొట్టిన ఉర్విల్

హ్యాట్రిక్ ఓటములతో ఐపీఎల్–19 సీజన్‌ను ఆరంభించినా ఆ తర్వాత క్రమంగా పుంజుకుని వరుస విజయాలతో అదరగొడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మరో గెలుపుతో ప్లేఆఫ్స్ రేసును రసవత్తరంగా మార్చేసింది. సొంతగడ్డపై ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ సేన.. ప్రత్యర్థిని 5 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. లక్నో నిర్దేశించిన 204 పరుగుల ఛేదనలో ఉర్విల్ పటేల్ (23 బంతుల్లో 65, 2 ఫోర్లు, 8 సిక్స్‌లు) చెపాక్‌లో లక్నో బౌలర్లపై పిడుగులా విరుచుకుపడటంతో ఛేదనను ఆ జట్టు 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. రుతురాజ్ గైక్వాడ్ (28 బంతుల్లో 42, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 85, 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపులకు తోడు షాబాజ్ అహ్మద్ (25 బంతుల్లో 43 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 203/8 స్కోరు చేసింది. కాగా ఈ విజయంతో పాయింట్ల పట్టికలో చెన్నై 12 పాయింట్లతో ఐదో స్థానానికి చేరగా 8 పరాజయాలతో ప్లేఆఫ్స్ రేసు నుంచి లక్నో జట్టు అధికారికంగా నిష్క్రమించింది.

### ఉర్విల్.. మెరుపుల్

1, 6, 6, 6, 6, 6, 4, 6, 1, 0, 6, 1, 1.. రికార్డు ఛేదనలో సీఎస్‌కే యువ సంచలనం ఉర్విల్ విధ్వంసం అది! 13 బంతుల్లోనే అర్ధశతకంతో లక్నో బౌలర్లను చెడుగుడు ఆడుకుని సీఎస్‌కేను గెలుపు రేసులోకి తీసుకురావడంలో అతడిదే కీలకపాత్ర. క్రీజులో ఉన్నది కొద్దిసేపే అయినా సంజూ శాంసన్ (14 బంతుల్లో 28, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), రుతురాజ్ ధాటిగా ఆడటంతో సీఎస్‌కే 4 ఓవర్లకే 47/1తో ఛేదనను ధాటిగానే ప్రారంభించింది. సంజూ నిష్క్రమణ అనంతరం క్రీజులోకి వచ్చాడు ఉర్విల్. ఎదుర్కొన్న రెండో బంతి నుంచే అతడి విధ్వంసం మొదలైంది. హ్యాట్రిక్ సిక్స్‌లతో అవేశ్ ఖాన్‌ను శిక్షించిన ఈ గుజరాత్ కుర్రాడు.. దిగ్వేశ్ ఓవర్లో విధ్వంసాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాడు. ఈ ఇద్దరి ఓవర్లలో చెన్నై ఏకంగా 50 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లేలో ఆ జట్టు 97/1తో నిలిచింది.

షమీ ఓవర్లో ఆఖరి బంతిని పాయింట్ వైపుగా తరలించి సింగిల్‌తో ఫిఫ్టీ పూర్తిచేసిన ఉర్విల్.. ఈ లీగ్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ సాధించిన జైస్వాల్‌తో సంయుక్తంగా నిలిచాడు. ఫిఫ్టీ అయ్యాక అతడు జేబులోంచి 'దిస్ ఈజ్ ఫర్ యూ పప్పా' అని రాసి ఉన్న చిట్టీని ప్రదర్శించాడు. దూకుడుగా ఆడే క్రమంలో షాబాజ్ విసిరిన పదో ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన అతడు.. ఎక్స్‌ట్రా కవర్ వద్ద అవేశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో లక్నో ఊపిరి పీల్చుకుంది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చెన్నై ఇన్నింగ్స్ 3.5 వద్ద క్రీజులోకి వచ్చినప్పుడు ఆ జట్టు స్కోరు 45/1 ఉండగా ఉర్విల్ నిష్క్రమించే (9.2 ఓవర్లకు) సమయానికి 126/2తో తిరుగులేని స్థితిలో నిలిచింది.



# త్రిష పెళ్లి చేసుకోవాలనుకున్న టాలీవుడ్ స్టార్ హీరో ఎవరో తెలుసా?



అందాల ముద్దుగుమ్మ త్రిష గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది తన అంద చందాలతో అందరి మనసు దోచుకుంది. కోలీవుడ్, మాలీవుడ్, బాలీవుడ్, అన్ని భాషల్లో నటించి, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది, స్టార్ హీరోయిన్‌గా తన సత్తా చాటింది. తెలుగులో అగ్రహీరోల అందరి సరసన నటించి, తన నటన అందంతో అందరి మనసు దోచేసుకుంది. ముఖ్యంగా కొన్ని రోజుల పాటు టాలీవుడ్‌లో వరసగా సినిమాలు చేసి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇప్పటికీ కూడా ఈ ముద్దుగుమ్మ తెలుగులో పలు సినిమాల్లో నటిస్తున్నట్లు సమాచారం, ముఖ్యంగా ఈ బ్యూటీ త్వరలో విశ్వంభర సినిమాతో తెలుగు అభిమానుల మనసు గెలుచుకుంది. ఇక తమిళనాడు ఎన్నికల్లో విజయ్ విజయం సాధించినప్పటికీ నుంచి సోషల్ మీడియాలో త్రిష ఎక్కువగా ట్రెండ్ అవుతుంది. ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే త్రిషకు సం బంధించిన ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ అది ఏమిటంటే? ఈ బ్యూటీ ఓ స్టార్ హీరోను వివాహం చేసుకోవాలనుకున్నదంట. త్రిష తెలుగులో చాలా మంది స్టార్ హీరోలతో నటించింది. ముఖ్యంగా ఈ చిన్నది మహేష్ బాబుతో కలిసి రెండు సినిమాలు చేసింది. అయితే ఈ బ్యూటీకి మహేష్ మంచి బెస్ట్ ఫ్రెండ్. కానీ మొదట్లో ఈ ముద్దుగుమ్మ మహేష్ బాబును వివాహం చేసుకోవాలి అనుకున్నదంట. కానీ అప్పటికే మహేష్ బాబు నమ్రతతో ప్రేమలో ఉండటం వలన అది వర్కౌట్ అవ్వలేదు.



## ప్రభాస్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్.. 'కల్కి 2' రిలీజ్ ఎప్పుడంటే?

2024లో విడుదలైన ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రం భారీ విజయం సాధించింది. ఈ సినిమా వేల కోట్ల రూపాయలను వసూలు చేసింది. ఇప్పుడు అందరి దృష్టి కల్కి పార్ట్–2 పై ఉంది. అయితే, రెండవ భాగం షూటింగ్ ప్రారంభంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో దీపికా పడుకొణె హీరోయిన్ గా నటించింది. రెండవ భాగంలోనూ ఆమె పాత్ర కొనసాగాల్సి ఉంది. అయితే కల్కి సీక్వెల్ నుంచి తాను తప్పుకుంటున్నట్లు దీపిక వెల్లడించింది. దీంతో చిత్ర బృందం మరో హీరోయిన్ ను వెతకాల్సి వచ్చింది. దీనికి తోడు బాలీవుడ్ లెజెండరీ నటుడు, బిగ్ బీ అమితాబ్ బచ్చన్ వయసు పైబడటంతో షూటింగ్ లో పాల్గొంటారా? లేదా? అన్న అనుమానాలు తలెత్తాయి.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust
Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020